303835

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడఎడిషన్ మాత్రం (ఆదివారపుసంచికతోసహా)

	పేటెంటుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరం చందా	64-50	73-00
అర్ధ సంవత్సరం	32-25	36-50
3 నెలల చందా	16-50	18-25
నెల చందా	5-50	6-25

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	పేటెంటుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సర చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
3 మాసములు	6-50	7-80

ఉదయం *** విజయవాడ మంగళవారం 14-11-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 218, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

ముల్కీపై ఆంధ్ర మంత్రుల వైఖరి వల్ల ముఖ్యమంత్రికి సంకటస్థితి

ప్రధానికి,తనకు అధికారం ఇచ్చే పత్రం పై ఆంధ్ర మంత్రుల సంతకాల కోసం పి.వి. విఫలయత్నం

ముఖ్యమంత్రితప్పుకోవాలా,లేక10మందిఆంధ్ర మంత్రులా అన్న మీమాంస బయలుదేరిన స్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 13 :

ముల్కీ సమస్య పరిష్కారం విషయంలో ప్రధానమంత్రికి ముఖ్యమంత్రికి అధికారమిస్తూ ఆంధ్ర మంత్రులు సంతకం పెట్టాలని ముఖ్యమంత్రి పక్షాన జరిగిన అఖరి యత్నం సఫలం కాలేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది. అందరికీ ఆమోదకరమైన పరిష్కారం ముఖ్యమంత్రి కనుగొనగలరని ఇదివరకు వారికి అందజేసిన విజ్ఞప్తి పత్రం చాలునని వారి అభిప్రాయంగా చెబుతున్నారు.

"ఈ ఆందోళనలు ఫలితంగా నా గడ్డి వ్యాపారం బాగా సాగుతోంది బావా!"

ముఖ్యమంత్రికి మేము అధికారం ఇవ్వలేదని పది మంది మంత్రులు చేసిన ప్రకటన ముఖ్యమంత్రికి ఇరకాటం అయింది. ఇందువల్ల ముఖ్యమంత్రి తప్పుకోవాలా? లేక ఆ పది మంది తప్పుకోవాలా అన్న మీమాంస కూడా బయలుదేరింది.మీ మంత్రుల సంగతి ఏమిటి? అని ఢిల్లీ ఇవాళ ముఖ్యమంత్రిని అడిగే అవకాశం లేకపోలేదు. ముఖ్యమంత్రిలో ఇది విశ్వాసం ప్రశ్న కాదని, వారు అంటున్నా, ఇది ప్రజల సమస్య అని వారు చెబుతున్నారు.

ఇప్పటి పరిస్థితి గురించి మొత్తానికి ఒక సంకటమైన పరిస్థితి ఏర్పడింది.

ముఖ్యమంత్రిని వెంటనే ఢిల్లీ రావలసిందిగా నిన్న వచ్చిన పిలుపు పై ముఖ్యమంత్రి ఇవాళ ఢిల్లీ వెళ్లారు. ఇదివరకు ముఖ్యమంత్రి తమ సహచరులను కొందరిని సలహాసంప్రతింపులకు పిలిచారు. ఈ సారి ఢిల్లీ పెద్దలే మీ సహచరులను కూడా కొందరిని తీసుకురమ్మన్నారు. ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి రాజధానిలో వున్న ఉద్యోగాల గురించి ఉపాధి కల్పన వివరాల గురించి అందించిన అంకెలు తమకు కావాలని కొందరు మంత్రులు కోరగా ముఖ్యమంత్రి ఆమోదం పొంది వాటిని వారికి అందజేస్తామని సమాధానం వచ్చినట్లు చెబుతున్నారు. ఆంధ్ర ఉద్యోగులు ఇచ్చిన అంకెలు ఒకటి, ప్రభుత్వం ఇచ్చిన అంకెలు వేరుగా వున్నాయి. ఆంధ్ర వుద్యోగులు ఇచ్చిన సంఖ్యలో నాల్గవ తరగతి సిబ్బంది కూడా చేర్చబడినందువల్ల తెలంగాణా వారి సంఖ్య అధికంగా కనిపిస్తోందని ఒక సంజాయిషీ వినిపిస్తోంది. అది సరికాదని, ఆంధ్రులకు అన్యాయం జరిగిందని, కేంద్ర ప్రభుత్వమే విచారించి తెలుసుకోవచ్చని ఆంధ్ర వుద్యోగులు అంటున్నారు.

ముఖ్యమంత్రి ఈ ఉదయంఢిల్లీ వెళ్లేముందు కొందరు మంత్రులు వారిని చూశారు. నిన్న మంత్రివర్గ సమావేశానంతరం పరి కొందరు ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వున్న పరిస్థితిని తెలుసుకొనడానికి ప్రధానమంత్రి ఒక ప్రత్యేక అధికారిని కూడా పంపించారని, ఆయన రాష్ట్రంలో వున్న ఉద్రిక్త పరిస్థితిని గురించి వారికి ఎరుకపరచారని తెలుస్తోంది.

విద్యార్థులు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన రైలు బండ్లను ఎందుకు ఆపుతున్నారు అన్న ప్రశ్నకు , అలా అయితే తప్ప కేంద్ర ప్రభుత్వం తమకు జరిగే అన్యాయాలు సవరించదని విద్యార్థి ప్రతినిధులు అధికారులకు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం అలస్యం అయిన కొద్దీ పరిస్థితి క్షీణించగలదని కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలందరికి ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని ప్రధాన మంత్రికి సూచిస్తారని ముఖ్యమంత్రి సన్నిహితులు ధైర్యంగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి కూడా పరిష్కారం అనేది సంప్రతింపులు , సంభాషణలు జరిపి నందువల్ల లభ్యం కాగలదని తమ విశ్వాసాన్ని నిన్న రాత్రి వెల్లడించారు. అధిష్ఠానవర్గం మరి కొందరు నాయకులను కూడా ఢిల్లీకి పిలుస్తుందని అనుకుంటున్నారు.

ముల్కీ పై కేంద్రంతో చర్చలకు ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

నేడు మరి అరుగురు మంత్రులు ఢిల్లీ వెళ్లే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ముల్కీ సమస్యగూర్చి ఇక్కడ తమ సంభాషణలు ముగించుకున్నాక, ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఆంధ్ర మంత్రులు నల్లగురు, తెలంగాణా మంత్రులు ఇద్దరూ కూడా రేపు ఢిల్లీ వెడుతున్నారు.

ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్ర అర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్, మంత్రులు శ్రీ కె. సి. పంత్, శ్రీ రామ్‌నివాస్ మీర్దా, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ప్రభృతులకు ఇక్కడ జరిగిన సంభాషణల సారాంశాన్ని నివేదించి పరిష్కారానికి అక్కడ తమ యత్నాన్ని కొనసాగిస్తారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మంత్రులు శ్రీయుతులు కాకాని వెంకట, రత్నం, పెంచికలపాటి రెడ్డి,అనగాని నిభంధనతరావు బలగం వెంకటరావు, టి. అంజయ్య ముఖ్యమంత్రి ఢిల్లీలో జరిపే సంభాషణలలో వారికి సలహా సంప్రదింపులు ఇవ్వడానికి వారి అభ్యర్థనంపై రేపు ఢిల్లీ వెడుతున్నారు.

సహచరులకు ముఖ్యమంత్రి సలహా

నిన్న రాత్రి ప్రొద్దుపోయేవరకు ముఖ్యమంత్రి తమ సహచరులతో ఈ విషయమై ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపారు. శాసన సభ్యుల అభిప్రాయాలు, తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్, ప్రాంతీయసంఘం అభిప్రాయాలు, ఉద్యోగుల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు వివిధ రాజకీయ నాయకులతో వారు జరిపిన సంభాషణల సారాంశాన్ని ఆయన తమ సహచరులకు వివరించినట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఇప్పటికీ తేలుతూ ఢిల్లీలోని పెద్దల సంప్రదింపులతోపాటు సమస్యయంతా సవ్యమైనదనీ, ప్రజలు ఉద్రేకానికి లోనుకాకుండా నిగ్రహంతో వెలిగేటట్లు ప్రజల సమక్ష ఉండి, పరిస్థితులు వారికివివరించవలసి, సమైక్యఆంధ్రప్రదేశ్ పరిరక్షణకు కంకణం కట్టుకోవాలని వారు తమ సహచరులకు హితవుపలుకుతూ చేశారు తెలుస్తోంది.

ఇదిలా వుండగా ఆంధ్ర మంత్రి నల్లగొండ గోపాలరెడ్డి, మంత్రులు జలగం వెంగళరావు, శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, చల్లా సుబ్బారాయుడు, మండలి వెంకటకృష్ణ రాష్ట్రమంత్రి శ్రీరామమూర్తి, లక్కరాజు లక్ష్మణదాసుగార్లతో ఢిల్లీలో మాటాడారు. మంత్రి శ్రీ పి. నరసింహారావు ఢిల్లీ వెళ్లడానికి సిద్ధంగా ఉండగా సీనియర్ ముఖ్యమంత్రి ఆలోచించారు.

మరి కొద్దిరోజుల తరువాత ఢిల్లీ వెడదామని ముఖ్యమంత్రి గోపాలరెడ్డి

(మిగతా 3 వ పేజీలో

ఆంధ్ర, తెలంగాణా నాయకుల వాదాలు

సుప్రీం కోర్టు ముల్కీ నిబంధనలు శాస్త్రీయమని చెప్పినందువల్ల వాటిని రద్దు చేసే ప్రశ్న లేదనీ, పూర్వ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, కేంద్ర అర్థికమంత్రి ఇచిన హామీల పేరిట అవి అమలు అయి తీరాలనీ తెలంగాణా నాయకులు వాదిస్తున్నారు. పెద్ద మనుషుల ఒప్పందాన్ని మించి రెండుసార్లు ముల్కీ నిబంధనల గడువు పొడిగించడం జరిగిందనీ, 1974తో గడువు తీరిపోయాక వాటిని కొనసాగించడం ఆంధ్ర ప్రాంత ప్రజకు అన్యాయం చేసినట్లే కాగలదనీ, పెంచబడిన ప్రాంతం పేరిట అనవసరంగా రద్దుల కొనసాగింపు పక్షపాతమే కాగలదనీ ఆంధ్రనాయకులు వాదిస్తున్నారు. ప్రాంతీయీకరణ అనేది తహసీల్దార్ ఉద్యోగం వరకు ఉండాలని ఆంధ్ర మంత్రులు చెప్పగా, శాఖాధిపతి కింది ఉద్యోగం వరకు అది కావాలని తెలంగాణా మంత్రులు చెబుతున్నా, మధ్యేమార్గానికి రాజీ సంభవమని తెలంగాణా నాయకులు ఆశపడుతున్నారు. ఆంధ్ర– తెలంగాణా ఉద్యోగి సంఘాలవారు తమతమ కారణాలు ప్రాంతీయీకరణ ఎద్దంటున్నారు. ప్రాంతీయీకరణ వద్దే వద్దని ఒకరు, ప్రాంతీయీకరణ వద్దే వద్దని మరొకరు తరువాయని ఆంధ్ర ఉద్యోగులు వాదించగా ముల్కీ నిబంధనలు తు. చ తప్పకుండా అమలు చేయాలని తెలం

వరంగల్లులో విద్యార్థుల సమ్మె

వరంగల్, నవంబరు 13 : వరంగల్లులో అన్ని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ముల్కీ నిబంధనలు అమలు జరపాలని కోరుతూ సమ్మె చేశారు.

కాకతీయ వైద్యకళాశాల విద్యార్థులు కాలేజి ఎదుట ఒక శిబిరంలోనూ, లక్ష్మీటాకీసు సమీపాన ఫుట్‌పాత్‌పై మరొక శిబిరంలోను రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు విడివిడిగా వూరేగింపులు జరిపారు. నాన్‌ముల్కీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఖిస్లామియా జూనియర్ కాలేజి విద్యార్థుల ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గడ్డి బొమ్మను 'నాన్‌ముల్కీ' అనే లక్షరాలు వ్రాసిన గుడ్డకప్పి వూరేగించి తగులబెట్టారు.

సమస్య పరిష్కారానికి ప్రధాని తక్షణమే జోక్యం చేసుకోవాలి

22 మంది ఆంధ్ర ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 13 : ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా ఉత్పన్నమైన సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్వయంగా శ్రద్ధ తీసుకోవాలని ఆంధ్ర ప్రాంతానికి చెందిన 22 మంది పార్లమెంటు సభ్యులు నేడు విజ్ఞప్తి చేశారు.

ఈ ఎం. పి.లు ప్రధానికి సంయుక్తంగా వ్రాసిన లేఖలో పై విధంగా కోరారు.

రాష్ట్రంలో పరిస్థితి త్వరితంగాఅధ్వాన్న రూపందాల్చుతున్నదని, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం లభించే అవకాశం కనిపించడం లేదని వీరు తమ లేఖలో పేర్కొన్నారు.

వారం రోజులక్రితం జరిగిన చర్చల అనంతరం, ఆంధ్ర, తెలంగాణా నాయకులు ఒక చోట కూర్చుని సమైక్య రాష్ట్ర పరిధిలో సామరస్యయుతమైన అంగీకారయుతమైన పరిష్కారాన్ని కనుగొనవలసిందిగా ప్రధాని సంప్రతించారు.

కొంత మంది రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తున్నందున రాష్ట్రంలో మరింత ఉద్రిక్త పరిస్థితి తలఎత్తుతున్నదని, ఇది దురదృష్టకరమైన పరిణామమని వీరు తమ లేఖలో పేర్కొన్నారు.

కొంతమంది బాధ్యతగల వ్యక్తులు తమ తీవ్ర వాదాలను పత్రికలద్వారా ప్రకటించడం వల్ల పరిస్థితి మరింత తీవ్రతర మవుతున్నది.

"ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఎలాంటి జాగు చేసినా సమైక్య రాష్ట్ర పరిధిలో సరత్పత్తికరమైన పరిష్కారం సమ్ముకాగల ప్రమాదం కలదని మేము భావిస్తున్నాము", అనివారు తెలియ జేశారు.

ఈ ఎం. పీ.లు తమ సంయుక్త ప్రకటనలో ఇంకా యిలా వివరించారు :—

"మేము ఆంధ్ర ప్రాంతంలో పర్యటించాము రాష్ట్ర రాజధాని నగరంలో ఆంధ్ర ప్రాంతం వారికి ఇతరులతోపాటు సమాన హక్కులు, అవకాశాలు, సౌకర్యాలు ఉంటేనే ఏ పరిష్కారమైనా తమకు సంతృప్తి కలిగిస్తుందని ప్రజలు ఖచ్చితంగా తెలిపారు.

రాజధాని నగరమైన హైదరాబాద్‌లో వచ్చే ఆదాయాన్ని జంట నగరాల అభివృద్ధికి, రాష్ట్రం మొత్తంలోను వున్న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు పెట్టాలని ఆంధ్ర ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణాలోని తమ సోదర ప్రజలకు, ఉద్యోగావకాశాలలో తగు సంఖ్యను కేటాయించడానికి ఆంధ్రప్రజలు వ్యతిరేకంగాలేరు.

ప్రాంతీయ రక్షణలు, తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఏర్పాటు అనేవి రాష్ట్రంలో భావసమైక్యతకు ఆటంకంగా ఉన్నవి. వీటికి బదులుగా యావత్తు రాష్ట్రంలోను అభివృద్ధి చెందనటువంటి, దుర్భిక్షంలో ఉన్నటువంటి ప్రాంతాల శీఘ్రతర ఆర్థికాభివృద్ధికి ఒకబోర్డును ఏర్పాటు చేయడం సమంజస చర్య కాగలదు.

ప్రధానికి సి. పి. ఐ. నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 13: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు డాక్టర్ రాజబహదూర్, శ్రీ వై. వి. కృష్ణారావు నేడిక్కడ ప్రధానమంత్రి శ్రీమతిఇందిరా గాంధిని కలుసుకొని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ముల్కీ సంక్షోభ నివిపరిష్కారం కనుగొనాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత వారు శ్రీ వై. బి. చవాన్‌ను, శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకున్నారు.

1970 లో హైకోర్టు తీర్పు తర్వాత పరిస్థితికి ,ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పుతర్వాత పరిస్థితికి లేదా ఏమీ లేదని, రెండు కోర్టులు కూడా ముల్కీ నిబంధనలు చెల్లుతాయని పేర్కొన్నవని, ఈ మితవాద కమ్యూనిస్టు నాయకులు చెప్పారు.

హైకోర్టు తీర్పు తర్వాత అప్పటి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర శాసన సభలో ఒక ప్రకటన చేస్తూ తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వ పదవుల్లో తెలంగాణా వారికి రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ విధానం అమలుకు హైకోర్టు తీర్పు అనుగుణంగా లేదని చెప్పారని వారన్నారు.

అప్పటికీ, ఇప్పటికీ తేడా ఒక్కటేనని, స్వప్రయోజనపరులు మెల్లిగా చేరి, ప్రగతిశీలక చర్యలన్నింటిని వ్యతిరేకిస్తున్నారని వారన్నారు.

తమిళనాడు అసెంబ్లీప్రారంభమైన కొద్ది సేపట్లోనే వాయిదా

శాసనసభను రద్దుచేయాలన్నసభాపతి సూచనకు ముఖ్యమంత్రి తిరస్కృతి

మద్రాసు, నవంబర్ 13 : తమిళనాడు శాసన సభ శీతాకాలపు సమావేశం నేడు ఉద్రిక్త వాతావరణంలో ప్రారంభమై గంటసేపైనకొద్దీసేపు జరిగిన తర్వాత సభాపతి శ్రీ మదియళగన్ సభను డిసెంబర్ 5 వరకు వాయిదా వేశారు. ఇలాంటి చర్య అపూర్వం.

శ్రీ ఎం. జి. రామచంద్రన్ లేవనెత్తిన ధర్మసందేహంపై సభాపతి మాట్లాడుతూ, రాష్ట్రంలో అసాధారణమైన పరిస్థితి ఏర్పడింది. గనుక సభ రద్దుకు సలహా యిచ్చి, తిరిగి ప్రజల తీర్పును కోరడం ద్వారా దీనికి అసాధారణమైన పరిష్కారం కనుగొన వలసిందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి సభాపతి సూచించారు.

శ్రీ కరుణానిధి సమాధాన మిస్తూ, తమకు సభలో అధిక సంఖ్యాక మద్దతు ఉన్నదని 1976 లో హోల్డ్ల మద్దతు వెళ్ళి తిరిగి అధికారంలోకి వస్తామని అన్నారు.

సభాపతి సూచనను పరిశీలించడానికి ముఖ్యమంత్రికి వ్యవధి నివ్వాలని సంస్థా కాంగ్రెస్ పక్షం నాయకుడు శ్రీ సాత్యప్పనాడార్ చేసిన ప్రతిపాదనను సభాపతి ఆమోదించి, సభను వాయిదావేసి సభనుంచి వెళ్లి పోయారు.

సభాపతి తొలగింపునకు డి. ఎం. కె. కు చెందిన యిద్దరు సభ్యులు నోటీసిచ్చిన తీర్మానంపై రేపు చర్చ జరుగు లుండని, అంతకు అర్థగంట ముందే సభాపతి ప్రకటించినందున ఈ చర్య సభ్యులందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది.

పాలకపక్షంలో అధిక సంఖ్యాక సభ్యుల మద్దతును, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన మంత్రివర్గం అధికారంలో కొనసాగడం ఉచితమేనా అని శ్రీ రామచంద్రన్ తమ ధర్మసందేహంలో ప్రశ్నించారు. ఆయన ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి డి. ఎం. కె.కు సభలో తొమ్మిది మంది సభ్యులున్నారు.

శ్రీ కె. టి. కె. తంగమణి (సి.పి.ఐ.)అయిదు జలపరుగుల్తూ, 1971లో డి. ఎం.కె. ఎన్నికలలో గెలిచినప్పుడు దానితో పొత్తు పెట్టుకున్న సి. పి. ఐ., కాంగ్రెస్, పి. ఎస్.పి యిప్పుడు దాని నుంచి విడిపోయినందున, పార్టీకూడా చీలిపోయినందున అప్పటి డి. ఎం. కె. యిప్పటి డి. ఎం. కె. బకటేనా అన్నదే ప్రశ్న అని అన్నారు.

ధర్మసందేహం"సందర్భోచితంగా"వున్నదని సభాపతి పేర్కొన్నారు. శాసన సభను రద్దు చేయవలసిందిగా గవర్నర్‌కు సలహా యివ్వవలసిందని, తిరిగి ప్రజల తీర్పు కోరవలసిందని శ్రీ కరుణానిధి మిత్రునిగా, 20 సంవత్సరాలుగా డి. ఎం. కె.తో సంబంధం వున్న వ్యక్తిగా తాము ఆయనకు సూచిస్తున్నామని ఆయన అన్నారు.

సభలో అసాధారణ పరిస్థితి ప్రవర్తిల్లుతున్నదని సభాపతి చెప్పారు. విద్యాసంస్థలు మూతపడ్డాయని, ప్రాణాలు, ఆస్తులకు భద్రత లేదన్న భావం ఏర్పడిపోయిందని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం అనంతరం శ్రీ సాత్యప్పనాడార్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిణామాల దృష్ట్యా, సభాకార్యకలాపాలు కొనసాగితే లని బయటవున్న పరిస్థితిని ప్రతిబింబించవని, అందువల్ల సభను వాయిదా వేయవచ్చునని తాను సూచిస్తున్నామని అన్నారు.

మంత్రివర్గానికి ప్రజల మద్దతు వున్నదా లేదా అని శ్రీ రామచంద్రన్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తబడలేదని సభాపతి అన్నారు. శ్రీ నాడార్ సూచనను ఆయన ఆమోదించారు.

పరిస్థితి యిప్పుడు స్పష్టమైందని, డి. ఎం. కె. శాసన సభాపక్షం నేటిరాత్రికి సమావేశమై పరిస్థితిని పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి శాసన సభ నాయిదా పడిన అనంతరం పత్రికా విలేకరులతోమాట్లాడుతూపేర్కొన్నారు. డి. ఎం. కె రోజు పొత్తుగల పార్టీల సభ్యులు కూడా ఆ సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

నా పార్టీ గైకొనబోయే అనుసరి చర్య ఏమిటని అడగా "నేను చూడండి"అనిఆయన జవాబిచ్చారు.

సభనాయిదా వేయాలన్న సూచనను మీరు వ్యతిరేకించి వుండ వచ్చునని గదా అని అడగ్గా, సభాపతి తమ నిర్ణయాన్ని ప్రకటించి, తాము ఏదైనా చెప్పేలోపల సభనిపివి పోయారని శ్రీ కరుణానిధి తెలిపారు.

ఇదిలా వుండగా, నవంబర్ 15న రాష్ట్ర వ్యాప్తంగా జరుపతలపెట్టబడిన హర్తాళ్‌ను పూర్తిగా విజయవంతం చేయవలసిందని హిందీ మజ్దూర్ సభ తమిళనాడు మండలి ప్రధాన కార్యదర్శి, శాసన సభ్యుడు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం అఖిలభారత వ్యవసాయ కూలీల సంఘం (శ్రీ ఎం.సిలమిత్తు (సిం. పి.) రాష్ట్ర ప్రజలకు, కార్మికులకు, రైతులకు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ డివిజన్‌లో 18 రైళ్ల అటకాయింపు

విజయవాడ, నవంబర్ 13: ముల్కీ సమస్య పై ఆందోళన జరుపుతున్న విద్యార్థులు విజయవాడ డివిజన్‌లో నేడు 19 లో 18 రైళ్లను అటకాయించారని వాటిలో 10 ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 6 పాసెంజర్ రైళ్లు, 2 గూడ్సు రైళ్లు కలసి నేటి సాయంత్రం ఇక్కడ అధికారికంగా తెలియజేయబడింది.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు 3 నుంచి 14 నిమిషాల నుంచి పాసెంజర్ రైళ్లు 3 నుంచి 48 నిమిషాల నుంచి నిలిపివేయబడ్డాయి.

బాపట్ల, నిడుబ్రోలు, సామర్లకోట, పిఠాపురం, పిఠాపురం పట్ట ఎక్స్‌ప్రెస్ రైళ్లను అటకాయించబడ్డాయి. పాసెంజర్ రైళ్లు నేటిపేరేం, చీరాల, చగల్లు, నడవనాల పరిరక్షణకు ఆంధ్ర ఉద్యోగుల సమితిను కలిపిన్న ప్రయోజనాల పరిరక్షణకు, రాష్ట్ర రాజధానిలో ఆంధ్రులకు న్యాయార్థి ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రభుత్వం ఒక రాష్ట్ర సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

గజిటెడ్ అధికారుల సంఘం ప్రయోజనాలు, కొప్పూరు, పెదబూరపాడు, గజ్జలకొండ, పూర్ణపురం రోడ్డు, పాచర్ల, సురజాల పట్ట అటకాయించబడ్డాయి. చిన గంజాంపట్ట ఢిల్లీ—మద్రాసు లింక్‌ఎక్స్‌ప్రెస్ 145 నిమిషాల నేపు లిపివేయబడింది. పెదపూరపాడు పట్ట గుంటూరు— హావెర్లా పాసెంజర్ 48 నిమిషాలు నిలిపివేయబడింది.

నటపురం పట్ట విద్యార్థులు సిగ్నల్ తీగలు వి చేశారు. కొప్పూరు పట్ట 46 నంబరు ఎక్స్‌ప్రెస్ రబ్బర్ నామర్లు తగలడ్డాయి.

సూచర్స— గురజాల మధ్య 265, 266 నంబరు రైళ్లు రద్దు చేశారు.

శ్రీ గోపాలరెడ్డి

హైదరాబాద్, నవంబరు 13 : శ్రీ యుతులు గోపాలరెడ్డి ఢిల్లీ రావలసిందిగా ప్రధానమంత్రి నుంచి పిలుపు వచ్చినట్టు తెలుస్తోంది. బహుశా రేపు లేదా ఎల్లుండి ఢిల్లీ వెళ్లవచ్చు.

ముఖ్యమంత్రి పాక్షిక వైఖరిపట్ల నిరసన

ఆందోళన సాగించాలని కాకినాడ పౌర సభ నిర్ణయం

కాకినాడ, నవంబరు 13: ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పాక్షిక వైఖరిని ఖండిస్తూ ముల్కీ నిబంధనల రద్దు చేయాలని కోరుతూ కాకినాడ పౌర సభవారు తీర్మానం చేశారు. శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

ఆందోళనను కొనసాగించడానికి శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షులుగా కార్యాచరణ సంఘం ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

శ్రీయుతులు పర్ల అప్పయ్యశాస్త్రి, అల్లా ప్రగడ రాఘవేంద్రరావు, పులపర్తి భీమశంకరం, సి. సత్యనారాయణ, ఎస్. కొండలరావులు ప్రసంగించారు. ముల్కీ నిబంధనల రద్దు చేయనిదే ఆంధ్ర రాష్ట్ర సమైక్యత రాష్ట్రంగా ఉండజాలదన్నారు.

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనయినా ఏ పేరుగలవారి ఉద్యోగావకాశాలు లేకుండా చేయడం రాజ్యాంగం పేర్కొన్న దానికి భిన్నం కాగలదని, రాష్ట్ర సమైక్యతకుకూడా భిన్నం కాగలదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గజిటెడ్ అధికారుల సంఘంవారి సమావేశములో తీర్మానం చేశారు.

గజిటెడ్ అధికారుల సంఘం ప్రయోజ

ముల్కీ వ్యతిరేకాందోళన ఉధృతి

సమ్మెలు, నిరాహార దీక్షలు కొనసాగింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13 : ముల్కీ సమస్యపై రాష్ట్రంలో కొనసాగుతున్న ఆందోళనను పోలీసు దళాలు శక్తిగా పరిశీలిస్తున్నవి.

ఇక్కడకు అందుతున్న సమాచారాన్నిబట్టి ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రాంతంలో ఆందోళన ముమ్మరంగా సాగుతున్నదని, విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారని, రైళ్లను అటకాయిస్తున్నారని తెలియవచ్చింది.

అయితే ఎక్కడా తీవ్రమైన స్థాయిలో అవాంఛనీయ సంఘటన జరిగినట్టు సమాచారం రాలేదు.

ముల్కీని అమలు పరచాలని తెలంగాణా లోని కొన్ని ప్రాంతాలలో విద్యార్థుల ఆందోళన కొనసాగుతున్నది.

కృష్ణాజిల్లా బందరులో గతశనివారంనాడు జహీరంగసభ జరిగిందని, ఈ సభకు కాలేజీల, హైస్కూళ్ల విద్యార్థులు హాజరైనారని, ముల్కీ నిబంధనలను రద్దు చేసేవరకు లేదా ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే వరకు సమ్మె కొనసాగించాలని ఈ సభలో నాయకులు మాట్లాడారని సమాచారం చేరింది.

బందరు—విజయవాడ ఎక్స్‌ప్రెస్సు వెళ్లవద్ద 25 మంది విద్యార్థులు నిరిపివేశారు.

బందరులో సి. హెచ్. కృష్ణమూర్తి, మరి 12 మంది విద్యార్థులు, కె. సీతారామరావు, మరి 18 మంది విద్యార్థులు రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు.

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో విద్యార్థులు ముల్కీ నిబంధనల అమలు జరపాలనికోరుతూ రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. వీరు గత శనివారంనాడు సమ్మె విరమించారు.

నల్లగొండ హెచ్. జి. కాలేజి విద్యార్థులు నేటినుంచి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

పశ్చిమ గోదావరి

పశ్చిమగోదావరిజిల్లా నుంచి వచ్చినవార్తలు: తణుకు, కన్నూరు, గుడ్డేగ, ఆకివీడు,గోపాలపురం, కొయ్యలగూడెం, దేవరుపేటలలో విద్యార్థులు సమ్మెలు, రిలేనిరాహార దీక్షలు జరుపుతున్నారు.

పెనుగొండ, భీమవరంలలో విద్యార్థులు రిలే నిరాహారదీక్షలు జరుపుతున్నారు. పాత విద్యార్థి శ్రీ ఎస్. ఎ. చక్రవర్తి నవంబరు 8వ తేదీ నుంచి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

మొగల్తూరులో సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

నర్సాపురం—గుంటూరు ప్యాసింజరును నర్సాపురం స్టేషన్‌వద్ద విద్యార్థులు గంటసేపు నిలిపివేశారు.

శ్రీకాకుళంజిల్లా

శ్రీకాకుళం జిల్లాలో విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు.

కరిపేడు, చీపురుపల్లిలకు చెందిన 50 మంది విద్యార్థులు వూరేగింపు జరిపి ముఖ్యమంత్రి గడ్డి బొమ్మను తగులబెట్టారు. విజయనగరం విద్యార్థులు శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ వద్ద హావడా—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారు.

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో విద్యార్థులు ముల్కీ నిబంధనల అమలు జరపాలనికోరుతూ రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. వీరు గత శనివారంనాడు సమ్మె విరమించారు.

నల్లగొండ హెచ్. జి. కాలేజి విద్యార్థులు నేటినుంచి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

జనసంఘ్ నిర్ణయం

ధరల పెరుగుదలకు ప్రభుత్వంపై పార్లమెంటులో నిందారోపణ

న్యూఢిల్లీ, నవంబరు 12: బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించే వరకు సిమ్లా ఒప్పందాన్ని అమలు చర్చకుండా నిలిపివుంచాలని జనసంఘం అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీవాజపేయీ నిన్న గట్టిగా కోరారు.

నిన్న యిచ్చట జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఉప ఖండంలో సుస్థిర శాంతి సాధనకై జరిగే ఏ చర్చలలో అయినా బంగ్లాదేశ్‌కు పాత్ర వుండాలని, ఈ యదార్థాన్ని పాకిస్తాన్ అంగీకరించాలని భారత్ పట్టబట్టాలని కూడ శ్రీ వాజపేయీ అన్నారు.

ఉపఖండం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మూడు దేశాల శిఖరాగ్ర సభ జరుగాలని కూడ శ్రీ వాజపేయీ కోరారు.

ధరల పెరుగుదల : ప్రభుత్వంపై నింద

ధరలు విపరీతంగా పెరిగి పోతుంటే దానిని ప్రభుత్వం నిరోధించలేక పోయినందుకు పార్లమెంటులో ప్రభుత్వంపై నిందారోపణ చేయాలని పంచదార, వంట నూనెల ధరలను పెంచాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని పార్లమెంటులో విమర్శించాలని జనసంఘం పార్లమెంటరీ పార్టీ నిన్న జరిపిన సమావేశంలో నిర్ణయించింది.

పార్లమెంటులో అనుసరించదగు వైఖరి గురించి జనసంఘం నిన్న జరిపిన సమావేశంలో చర్చ జరిగింది. పాకిస్తాన్ వైఖరి నిరంతరం వ్యతిరేక దోరణిలో వుంటున్నందున సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేయాలని కూడా కోరాలని జనసంఘం వర్గం నిర్ణయించింది.

పాకిస్తాన్ వైఖరి కటినంగా వుంటున్నదని ప్రధానిచేసిన ప్రకటనను యీ సమావేశం గమనించింది.

బెంగుళూరు—తిరుపతి విమానం సర్వీసుకు ప్రారంభోత్సవం

తిరుపతి, నవంబరు 13 : బెంగుళూరు—తిరుపతి విమాన సర్వీసుకు కేంద్ర యాత్రాభివృద్ధిశాఖ సహాయమంత్రి డాక్టర్ సరోజినీ మహిషి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

బెంగుళూరు నుంచి మొదటి విమానం నిన్న ఉదయం 8—55 గంటలకు ఇక్కడకువచ్చింది. డాక్టర్ సరోజినీ మహిషి, మైసూరు మంత్రులు శ్రీయుతులు బదరీ నారాయన్, ఆజీజాసేథ్ భారత ప్రభుత్వ యాత్రాభివృద్ధిశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఎల్. రామన్ ఈ విమానంలో ఇక్కడకు వచ్చినవారిలో ఉన్నారు.

ప్రకటన

బాబూ! వెంటనే రావలయును
నీవు వ్రాసిన ప్రకారం
మనము మార్చుకొన్నాము.
ఇట్లు, నీ అక్క కె. బేబి

పుణ్యస్మృతి

అమర జ్యోతి స్వర్గీయ శ్రీమతి యలమంచిలి లక్ష్మీ తాళ్వేశ్వరమ్మ జననం: 10.5.1936 మరణం: 14.11.1971
సాంవత్సరిక పుణ్యతిథి : 14—11—1972

మరువరాని మధుర మూర్తిని, ప్రేమార్ద్ర హృదయమును తల్చుకుంటూ నీ పవిత్రాత్మను అత్యున్నత స్థానమును జేర్చుటకై భగవంతుని ధ్యానించుచున్న నీ భర్త: యలమంచిలి మహేశచంద్రచౌదరి, కొణికి: గ్రామ మునసబు అండ్ పోస్టుమాస్టరు, కాయింటు సెక్రటరీ, ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘం. నీ చిరంజీవులు : లక్ష్మీనరసమ్మ, B.Sc, I Year, జ్ఞానేశ్వర్, యశోధరాదేవి, శ్రీ చైతన్య దేవ్.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతి మన వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మన్యాన్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
ఈమని	—	గుంటూరు
ప్రత్తిపాడు	—	,
ఉండి	—	పశ్చిమ గోదావరి
ధర్మాజిగూడెం	—	,,
విజయరాయ్	—	,,

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆంధ్రులు 'విచక్షణ'ను సహించడం కల్ల

గుంటూరు బహిరంగ సభలో పలువురు వక్తల తీవ్ర హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 13 : "ముల్కీ సంక్షోభం సమస్యను సత్వరంగా పరిష్కరించ లేక పోతే ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారిపేరామాచేయుటంచందిద"ని నిన్నిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఎం. ఎల్. ఏ. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెంటనే శాసనసభను సమావేశ పరచి యీ సమస్యను చర్చించాలని ఎం. ఎల్. ఏ. శ్రీ సి. ఏ. కె. రావు హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ మహాసభలు రెండు రోజుల అనంతరం ఆంధ్రులకు అగ్ని పరీక్ష అయిన యీ ముల్కీ సమస్యను ఎన్ని త్యాగాలకైనా వోర్చి అవసరమైతే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రతిఘటించాలనే నిర్ణయంతో పెద్దబహిరంగ సభతో ముగిశాయి.

ఆంధ్రులపట్ల 'విచక్షణ' చూపబడుతున్నా యికమందు సహించేది కల్ల అని పక్షంలంతా హెచ్చరించారు.

కాకినాడ, ఏలూరు, గూడూరు, గుంటూరులకు చెందిన నలుగురు ఇండిపెండెంట్ ఎం. ఎల్. ఏ.లతో ఒక కేంద్ర సంయుక్త కార్యాచరణ సంఘం ఏర్పడ్డది.

శ్రీ సి. వి. కె. రావు ఆవేశంతో మాట్లాడుతూఒక విధంగా సుప్రీంకోర్టు ఆంధ్రుల కళ్లు తెరిపించింది అన్నారు. 3 కోట్ల మంది ఆంధ్రులు, మైనారిటీ అయిన కోటిమంది తెలంగాణా వారికి బానిసలుగా ఉండటానికి ఎంత మాత్రం అంగీకరించరు. అట్లాచేసే హక్కు ఏ ప్రభుత్వానికిలేదు. నైజాంచేత ముద్రవేయబడిన వారికి నైజాం పోయిన యిన్నాళ్ల తర్వాత ప్రత్యేక హక్కులు యింక చెల్లవు అని శ్రీ రావు ప్రకటించారు. ముఖ్యమంత్రి మైనారిటీ పక్షపాతిగా మనల్ని నెత్రిబాగులవారిగా చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. అటకట్టు అనే సమయం ఆసన్నమైంది. ఈ విద్యార్థి ప్రజా నెల్లనను ఎవరూ అడ్డగించలేరు అని ఆయన అన్నారు.

శ్రీ శ్రీరాములు ప్రసంగం

ఎం. ఎల్. ఏ. శ్రీ శ్రీరాములు ప్రసంగిస్తూ ముల్కీలను ఏ రకంగానో ఒకరకంగా ప్రవేశపెట్టే యత్నం జరుగుతున్నది. జరగనివ్వరాదు. ఉద్యమం మరింత ఉధృతం చేయాలి. ఆదాయం ఒకరిది అభివృద్ధి వేరొకరిది కారాదు అని హెచ్చరించారు. తమకు అందిన సమాచారాన్నిబట్టి ప్రధాని ఆర్డినెన్స్ జారీ చేయాలనుకున్నా, ముఖ్యమంత్రి ప్రభృతులు ఆందుకు వారించే యత్నం చేశారని తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఇన్నాళ్లకు ప్రజల అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పిన మన ఆంధ్ర మంత్రులను ఆయన అభినందించారు.

శ్రీ శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ 'అక్కడ హైదరాబాద్‌లో మనవారు అవమానాలు, తన్నులు భరించే రోజులు పోయాయి. ముల్కీ పాస్‌పోర్టుతో కేంద్రంచే నియమింపబడిన శ్రీ పి. వి. ఆధ్వర్యం లో ఆంధ్రులకు న్యాయం జరగదు అని అన్నారు. ముల్కీలే కాదు అన్ని ప్రత్యేక భద్రతలు రక్షణలు తెలంగాణావారికి పనారి అని శ్రీ రెడ్డి హెచ్చరిస్తే, శ్రీ శ్రీరాములు పేర్నాటు మనం కోరుతున్నాం అన్న ప్రశ్నయే లేదు. ఎందుకంటే ఆంధ్ర రాష్ట్రం అనేది మొదట్నించి వున్నది. అందులో తెలంగాణా వచ్చి కలిసింది. వారికి ముల్కీలు లేకుండా వుండాలని లేకపోతేవేరై పోవచ్చును. మనం అన్నికృత ఎంతమాత్రము కోరము" అని పేర్కొన్నారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు డా. సదాశివరావు అధ్యక్షత వహించారు.

తిరుపతి విద్యార్థి నాయకుడు శ్రీ వెంకటేశ్వరరావు ఆవేశంగా ప్రసంగిస్తూ 'ముల్కీ' అన్నది యిక క్షణం కూడా సహించేది లేదు. విద్యార్థుల ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఆంధ్రుల పట్ల ఆంధ్ర విద్యార్థులకు అవకాశాల పట్ల యిక అన్యాయాలు సహించేది కల్ల అని హెచ్చరించారు. మహాసభలు విజయవంతం కావాలి అని శ్రీయుతులు కడప కోటిరెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, తెన్నేటి విశ్వనాథంలు సందేశాలు పంపించారు. ఈ సభల కార్యదర్శులు శ్రీయుతులు రాజగోపాలాచారి, ఎం. సుబ్బారావులు ఎం. ఎస్. ఎ. శ్రీ ఎస్.వెంకటరత్నం, శ్రీ జి. గంగాధరరెడ్డి ముగ్గురు వారు ప్రసంగించారు. పలువురు స్త్రీలు సహా వేలాది ప్రజలు సభలకు హాజరైనారు.

'ముల్కీ' ల రద్దుకై ఉద్యమాన్ని ఉధృతం చేయటంలో అన్ని వర్గాల వారు సహకరించాలనే సదాశయాన్ని లక్ష్యంతో ఏర్పడ్డ కార్యాచరణ సంఘంలో అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకటరత్నం శ్రీయుతులు కల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పి. వి. కె. రావు, ఎ. శ్రీరాములు ఉపాధ్యక్షులు.

రోశయ్య విజ్ఞప్తి :

తెలంగాణా ప్రజలే సర్దుబాటుకుసిద్ధపడాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13: "గతంలో ప్రత్యేక తెలంగాణా కావాలని కోరిన తెలంగాణా ప్రాంత ప్రజలు యిప్పుడు ఆ వినాదాన్ని మరిచేసినట్లున్నారు. సమగ్ర రాష్ట్రంలోనే వారికి లాభదాయకంగా వుంటుందని అనుకుంటున్నారు. అంతవరకు సంతోషం. కాని ఆంధ్ర ప్రజలను కూడ సమాన స్థాయిలో మనపైన గౌరవ ప్రపత్తులతో చూచేందుకు అంగీకరించాలి" అని శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: "ఆంధ్ర ప్రజలు యింతకాలంగా చేసిన త్యాగాలకు విలువ కట్టేవారు లేక పోవుట మిక్కిలి విచారకరము. రాష్ట్ర రాజధాని, హైకోర్టు కూడా తెలంగాణాలో వుండేందుకు అంగీకరించారు. వాటా కోరలేదు. రమారమి 500 కోట్ల నుండి 600 కోట్ల రూపాయల విలువ గల పరిశ్రమలు హైదరాబాద్, కొత్తగూడెం తదితర తెలంగాణా ప్రాంతాలలో నెలకొల్పబడుతుంటే మన రాష్ట్రం సౌభాగ్యవంతమవుతున్నట్లు సంతసించారే గాని జుగుప్స చెందలేదు.

"ఆంధ్రప్రాంతంలో విశాఖలో ఒకటి రెండు పరిశ్రమలు మినహాయిస్తే వేరొక పరిశ్రమ లేదే?

నీకంట్లో నా వేలు నా నోట్లో నీ వేలు

రాష్ట్ర రాజధాని నగరంలో ఆంధ్రవిద్యార్థులు చదువుకొనేందుకు అవకాశాలు లేవు. వుద్యోగాలు తెలంగాణావారే పొందారు. ఒక సంవత్సరం కాదు, పదహారేళ్లుగా యీ స్థితి కొనసాగింది. ముల్కీ సమస్య పేరుతో ఆంధ్ర ప్రజలలో అణగారివున్న ఆలోచనలు, ఆవేదనలు వెలికి వచ్చాయి. ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతం వారికి ప్రత్యేక సౌకర్యాలు ఏళ్లకాలం కొనసాగరాదంటున్నారు. తెలంగాణా నాయకులు ప్రజలు యోచించి మనస్సు సర్దుబాటు చేసుకోవాలి. అంతేగాని యెల్లకాలం 'నీ కంట్లో నా వేలు పెడతాను, నా నోట్లో నీ వేలు పెట్టు" అన్నట్లుగా కోరరాదు.

ఈ వివాదము సర్దుబాటు చేసుకోవాల్సిం తెలంగాణా వారే గాని ఆంధ్రులు సర్దుబాటు చేసుకోవలసింది చేసుకొనగలిగింది యేమీ లేదు. ఆంధ్ర ప్రజలు త్యాగం చేసేందుకు వారివద్ద మిగిలి వున్నది ఏమీ లేదు కూడా.

ప్రత్యేక తెలంగాణావాదం సరియైనదని ప్రస్తుతస్థితి నిరూపిస్తున్నది

సత్యనారాయణ రెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13: ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు అమలు విషయంలో ఆంధ్ర ప్రాంతమంత్రులు, శాసన కర్తలు వహిస్తున్న వైఖరివలన, కేవలంప్రత్యేక తెలంగాణాలోనే తెలంగాణా ప్రజలకు న్యాయం కలుగగలదని తెలంగాణా ప్రజాసమితి వాదం, వైఖరి సరియైనదని సరితత గట్టిగా ఋజువయిందని, ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి నిన్న సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రంలో శ్రీ సత్యనారాయణరెడ్డి ఇలా అన్నారు:—

"ముందు ముందు తెలంగాణావారికి ఎటువంటి రక్షణలు కొనసాగుటకు ఆంధ్ర ప్రాంత మంత్రులు వ్యతిరేకంగా ఉండటం ఆంధ్ర ప్రాంతపు ముఖ్యమంత్రుల హయాంలోఅయితే అర్థం చేసుకొనవచ్చును. కాని మీ నాయకత్వంలోని మంత్రివర్గం కూడా అటువంటి వైఖరి అవలంబించటం అర్థం చేసుకొనటానికి వీలు లేకుండాఉన్నది" అనిఆయన ఆవిజ్ఞప్తిపత్రంలో పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వ విధి ఒక నిదాదాంతంగా చేయబడిన తీరు చూస్తే తెలంగాణారు చెందిన ఏ ముఖ్యమంత్రిగానీ, ఇతర మంత్రులుగానీ, పార్లమెంటు సభ్యులుగానీ ముల్కీ నిబంధనల అమలు కావాలనే దృఢ వైఖరిని ఆంధ్ర మెజారిటీ అనే అడ్డంకి ఉన్నంత కాలం సహించబాలరు అని స్పష్టం అవుతున్నది.

పెద్ద మనుషుల ఒప్పందం, తెలంగాణా రక్షణలు పొందు వరచబడిన అఖిలపక్ష ఒప్పందం యీ రెండిటినీ గమనించిన మీరాటు, తెలంగాణావారు, ప్రత్యేక రాష్ట్రముపైకి మొగ్గు చూపుతున్నారు.

ఆంధ్రప్రాంతం వారి వైఖరి దృష్ట్యా, రాష్ట్రమును విభజించాలని కేంద్రానికి సిఫార్సు చేయవలసిందిగా శ్రీ సత్యనారాయణ రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

రైళ్ల రాకపోకలకు సికింద్రాబాద్ డివిజన్‌లో కూడా అంతరాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13: విద్యార్థుల ఆందోళన మూలంగా దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్‌లో నిన్న కూడా రైళ్ల రాకపోకలకు విఘ్నం కలిగింది.

దక్షిణమధ్యరైల్వే నిన్న ఒక పత్రికా ప్రకటన జారీ చేస్తూ ఆందోళనదారులు అలారం గొలుసులను లాగారని, రైలు పట్టాలపై చెట్టు బోదెని అడ్డంగా పెట్టారని, సిగ్నల్ తీగలను తెంపారని, హెచ్చరిక పైపులను తీసివేశారని, రైళ్ళ పై రాళ్లు విసిరారని పేర్కొన్నది. సికింద్రాబాద్ డివిజన్‌లో సికింద్రాబాద్—విజయవాడ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడ—సికింద్రాబాద్ ప్యాసెంజర్‌ను కాజీపేట వద్ద వరుసగా 105 నిముషాలు, 95 నిముషాలు ఆపివేశారు.

మద్రాసు—హావురా ఎక్స్‌ప్రెస్‌ను నడపడానికి ఏర్పాట్లు

నవంబర్ 13 న మద్రాసులో బయల్దేరే మద్రాసు— హావురా ఎక్స్‌ప్రెస్‌ను హావురా వరకు, నవంబర్ 12 న వాల్తేరు వచ్చే హావురా మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను మద్రాసు వరకు నడపడానికి నిర్ణయించుకున్నారు.

మద్రాసు—హావురా ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 12 న విజయవాడ నుంచి హావురా వరకు, నవంబర్ 13 న మద్రాసులో బయల్దేరే మద్రాసు— న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఢిల్లీ వరకు ,నవంబర్ 13 న విజయవాడ చేరుకొనే న్యూఢిల్లీ— మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను మద్రాసు వరకు నడపడానికి ఏర్పాట్లు జరిగాయి.

హావురా—మద్రాసు మెయిల్‌ను తుని వద్ద హావురా— హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను తుని, అనకాపల్లి వద్ద, పూరీ—సికింద్రాబాద్ ప్యాసెంజర్‌ను అనకాపల్లి వద్ద, నర్సాపూర్ గుంటూరు ప్యాసెంజర్‌ను నర్సాపూర్‌వద్ద, విద్యార్థులు అటకాయించారు.

టాటానగర్— మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను, మద్రాసు —హావురా ఎక్స్‌ప్రెస్‌ను, మద్రాసు —న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను గూడూరు వద్ద 15 నుంచి 45 నిముషాల వరకు ఆటకాయించారు.

డైనింగ్‌కారులో పదార్థాల స్వాహా

ముల్కీ నిబంధనలను వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్న విద్యార్థులు నిన్న ఉదయం మద్రాసు ఎగ్మోర్ బి. టి. ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కారులో ప్రవేశించి అందులోని లోపల సరఫరాచేసిన పదార్థాలన్నింటిని భారీ చేశారు.

మద్రాసు, నవంబరు 13: ప్రధాన మంత్రి శ్రీ కెరర్డ్ ఆదివారము మద్రాసు వచ్చారు.

మదరాసు రేసులు

శనివారం రేసుల ఫలితాలు

మద్రాసు, నవంబరు 12: నిన్న యిక్కడ గిండీలో జరిగిన రేసుల ఫలితాలు:

(1నావిన్‌ప్లేట్, 2 పూనా ప్లేట్ రేసుల ఫలితాలు 12వ తేదీ పత్రికలో ప్రచురించాము) తక్కిన రేసుల ఫలితాలు దిగువన యిస్తున్నాము:—

3. అలీఅస్కార్ మెమొరియల్ ప్లేట్

గెలుపు — ప్రిన్స్ రాయలా
2. ఖిన్ సాకారా.
3. ఖాన్ బహదూర్.

టోట్ చెల్లించినది: గెలుపునకు రు 16, ప్లేసులకు రు. 12 లు, రు. 40 లు, రు. 32 లు.

4 పాటన్ ప్లేట్

గెలుపు— ది సెనేటర్.
2. ఫెయిర్‌కోర్టు.
3. బులాండ్.

టోట్ చెల్లించినది: గెలుపునకు రు 36లు, ప్లేసులకు రు. 14లు, రు. 40లు, రు20లు.

5 కావేరి ప్లేట్

గెలుపు— ట్రెపీ
2. కింగ్స్ ప్రైజ్.
3. యంగ్‌రాక్.

టోట్ చెల్లించినది: గెలుపునకు రు. 16. ప్లేసులకు రు 20లు. రు, 90లు.

6. అపోల్లో ప్లేట్

గెలుపు—సూపర్‌సీర్.
2. రాయల్ విస్.
3. ఆర్మ్‌స్ట్రాంగ్.

టోట్ చెల్లించినది: గెలుపునకు రు. 28. ప్లేసులకు రు 12లు., రు14లు, రు 18లు.

7 నావిస్ ప్లేట్ — రెండవ డివిజన్

గెలుపు—పెప్పీకప్‌కిక్. 2. బ్లూడివైన్. 3. నవసీర్.

టోట్ చెల్లించినది: గెలుపునకు రు.28లు. ప్లేసుకు రు.12లు., రు18లు., రు20లు.

డ్రాప్ పాట్ —రు 64,139

(ఒకే ఒక టిక్కెట్)

టిబుల్—రు 96 (757 టిక్కెట్లు)
డబుల్—రు 25 [439 టిక్కెట్లు)
తనాలా—రు. 7564 (క్యారీడ్ వోవర్)

ఆదివారం ఫలితాలు

మద్రాసు, నవంబరు 13: నిన్న ఇక్కడ జరిగిన గుర్రపు పందెముల ఫలితాలు:

1. జూవెనైల్ ప్లేట్ మొదటి డివిజన్

టర్బ్యులెన్స్ (ప్రథమస్థానం) విన్ రు.180 ప్లేస్ 32.
గోల్డెన్ ఆర్బిడ్ (ద్వితీయస్థానం) ప్లేస్ రు. 18.
మవుంట్ బ్లాక్ (తృతీయస్థానం) ప్లేస్ రు. 22.
అన్నీ పరిగెత్తాయి.
ఫోర్‌కాస్ట్ రు. 721.

2. ఎవరెస్ట్ ప్లేట్

డబుల్ బర్నర్ (ప్రథమస్థానం) విన్ రు. 18. ప్లేస్ రు. 14.
హైరేంజి (ద్వితీయస్థానం) ప్లేస్‌రు.12.
టెక్సాస్‌కోల్ట్ (తృతీయస్థానం) ప్లేస్ రు. 18.
ఫోర్‌కాస్ట్—రు. 36.
అన్ని గుర్రాలూ పరిగెత్తాయి.

ఆదివారంనాటి ఫలితాలు

అశ్వఘోష్

మద్రాసు, నవంబర్ 13 : గిండీలో నిన్న జరిగిన గుర్రపు పందాల ఫలితాలు :—

1. జువనైల్ ప్లేట్—డివిజన్

టర్బులెన్స్— గెలుపునకు రు. 180, ప్లేస్‌కు— రు. 32.
గోల్డెన్ ఆర్బిడ్— ప్లేస్— రు. 18.
మవుంట్ బ్లాంక్— ప్లేస్—రు. 22.
రీగల్ బర్డ్— 4వది.
ఆల్‌రన్—ఫోర్‌కాస్ట్ రు. 721.

2. ఎవరెస్ట్ ప్లేట్

బబుల్ బర్నర్— గెలుపునకు రు. 18. ప్లేస్ — రు. 14.
హైరేంజు — ప్లేస్ రు. 12.
టెక్సాస్‌కోల్డ్ — ప్లేస్ రు.18.
మఖియవల్లి — 4వది.
ఆల్‌రన్— ఫోర్‌కాస్ట్— రు. 36.

3. గుడ్‌వాడ్ ప్లేట్

ట్రీస్‌ప్లెజర్ — గెల్పునకురు.378, ప్లేస్‌కు రు. 66.
పెస్టర్ — ప్లేస్ రు. 24
శ్రీమాన్ — ప్లేస్ రు. 78
ఆర్డెంట్‌స్టార్ — 4వది
నాట్ రన్ — డ్రెడ్రిమ్
ఫోర్‌కాస్ట్ — రు. 2233

4. చిర్డ్ వరం గోల్డ్‌కప్

బాటెనెక్ట్— గెలుపునకు రు. 20, ప్లేస్ — రు. 20.
హాంట్స్‌మూన్— ప్లేస్ రు. 20.
మ్యెరీ, బేర్— ప్లేస్ రు. 10.
కాంథాం — 4వది.
నాట్ రన్— రేర్ హెవెన్ / ఫోర్‌కాస్ట్

శాతవాహన కళాశాల ఊరేగింపు ప్రదర్శనలు

విజయవాడ, నవంబరు 13: ముల్కీ నిబంధనల రద్దుకు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం పట్ల తీవ్ర నిరసన తెల్పుతూ శాతవాహన కళాశాల విద్యార్థులు నేడు వూరేగింపు ప్రదర్శనలు జరిపారు.

విజయవాడ ఆర్. టి. సి. డిపో నుంచి బస్సులను ఒక గంట ఆలస్యంగానైనా ప్రదర్శకులు వదలిపెట్టలేదు అని విద్యార్థి నాయకుడొకరు చెప్పారు.

4. ఎవరెస్ట్ ప్లేట్

డబుల్ బర్నర్ (ప్రథమస్థానం) విన్ రు. 18. ప్లేస్ రు. 14.
హైరేంజి (ద్వితీయస్థానం) ప్లేస్‌రు.12.
టెక్సాస్‌కోల్ట్ (తృతీయస్థానం) ప్లేస్ రు. 18.
ఫోర్‌కాస్ట్—రు. 36.
అన్ని గుర్రాలూ పరిగెత్తాయి.

5. మాన్సూన్ ప్లేట్

పేర్‌జింట్— గెల్పునకు రు. 28, ప్లేస్ — రు. 16.
సన్‌టాస్— ప్లేస్— రు. 10.
బీయం— ప్లేస్ రు. 22.
రేర్ రాయల్ — 4వది.
ఆల్ రన్— ఫోర్‌కాస్ట్ రు. 36

6. గిండీ ప్లేట్

బీయమ్స్ ప్రయిడ్— గెల్పునకు రు.12, ప్లేస్‌కు రు. 10.
ఫన్‌లుక్ — ప్లేస్ రు. 18
సాడూన్ — ప్లేస్ రు. 32.
రాక్ డి ఆర్టీ— 4వది.
ఆల్‌రన్ / ఫోర్‌కాస్ట్— రు. 26.

7. జువనైల్ ప్లేట్—డివిజన్ II

కామిడిస్టార్— గెల్పునకు రు. 24. ప్లేస్ రు. 10.
పీటర్‌సిస్టాట్— ప్లేస్ రు. 16.
డిల్‌వాలే— ప్లేస్ రు. 16.
ఫ్రెండ్లీ టైమ్ — 4వది.
ఆల్‌రన్ — ఫోర్‌కాస్ట్ రు. 30.
జాక్‌పాట్— రు. 15532 (నాలుగు టిక్కెట్లపై).
టిబుల్—రు.53(1433టిక్కెట్లపై)
డబుల్ —రు.14(751 టిక్కెట్లపై)
తనాలా—రు.187(213టిక్కెట్లపై)

ముల్కీపై కేంద్ర నాయకత్వంతో మరో విడత చర్చలు

ఢిల్లీ రావలసిందిగా తెలంగాణా ఆంధ్రకాంగ్రెస్‌నాయకులకు పిలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 13 : ముల్కీ నిబంధనల సమస్యకు ఒక పరిష్కారాన్ని సాధించే విషయంలో కేంద్ర నాయకత్వంతో మరో విడత చర్చలు జరిపేందుకు వీలయినంత త్వరలో ఢిల్లీ రావలసిందిగా ఆంధ్ర ప్రదేశ్‌లోని కాంగ్రెస్ నాయకులకు కబురు వెళ్ళింది. తెలంగాణా ప్రాంతం కాంగ్రెస్ నాయకులకు కూడా ఈ ఆహ్వానం వెళ్ళింది. వారంతా నవంబర్ 14వ తేదీనాటికి ఇక్కడ వుండగలరని భావిస్తున్నారు.

ముల్కీ సంక్షోభం మూలంగా ఉత్పన్నమయిన పరిస్థితిని గురించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం నిన్న పరిశీలించింది. ఈ సమస్యను పరిష్కరించడంలో ఇంకేమాత్రం ఆలస్యం చేయకూడదని, లేని పక్షంలో మరింతగా చిక్కులు ఏర్పడవచ్చునని అధిష్టాన వర్గంఅభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల నాయకులు ఢిల్లీలో జరిపిన మొదటి విడత చర్చల అనంతరం హైదరాబాద్‌లో అంత పురోగతిని సాధించలేక పోయినందువల్ల ఢిల్లీలోనే ఈ పరిష్కారాన్నిసాధించే సూచనలుకన్పిస్తున్నాయి.

ఉభయ ప్రాంతాల నాయకులు ఒక వోట సమావేశమై రాష్ట్ర సమైక్యతను దృష్టిలో పెట్టుకుని పరస్పర ఆమోదయోగ్యమయిన పరిష్కారాన్ని కనుగొనవలసిందిగా కేంద్ర నాయకులు ఇంతకు క్రితం ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన సీనియర్ నాయకులను కోరిపున్నారు.

— — — :o: — — —

కొత్త ఉక్కుఫ్యాక్టరీల శక్తి పెంపుపై త్వరలో ప్రకటన

ధార్వార్, నవంబర్ 13: ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతున్న మూడు ఉక్కు కర్మాగారాలలో ఒక్కొక్కదాని ఉత్పత్తి శక్తిని పది లక్షల టన్నుల నుంచి నలభై లక్షల టన్నులకు పెంచవలసిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించే వున్నదని, ఈ మేరకు నిర్ణయం త్వరలో ప్రకటించబడుతోందని న్యూఢిల్లీలో జరిపిన మొదటి విడత చర్చల అనంతరం హైదరాబాద్‌లో అంత పురోగతిని సాధించలేక పోయినందువల్ల ఢిల్లీలోనే ఈ పరిష్కారాన్నిసాధించే సూచనలుకన్పిస్తున్నాయి.

ఉభయ ప్రాంతాల నాయకులు ఒక వోట సమావేశమై రాష్ట్ర సమైక్యతను దృష్టిలో పెట్టుకుని పరస్పర ఆమోదయోగ్యమయిన పరిష్కారాన్ని కనుగొనవలసిందిగా కేంద్ర నాయకులు ఇంతకు క్రితం ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన సీనియర్ నాయకులను కోరిపున్నారు.

— — — :o: — — —

ఒక టెలివిజన్ సెట్ లేక ఒక నవీన రికార్డు ప్లేయర్ గెలుపొందండి

ఎంట్రీ ఫీజు లేదు. మీ ఎంట్రీ ఇప్పుడే పంపండి.



నేషనల్ జెమ్ టీల్స్ అత్ పవర్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ సెట్టు బ్యాటరీ ఎలిమినేటర్‌తో రు. 270/ ఖరీదు గల దానిని అర్హ భాగ్యశాలే గెలుపొందినవారి కందరకు యివ్వబడును.

ఈ పోటీ నేషనల్ జెమ్ ట్రాన్సిస్టర్ సెట్లు విన్న వృతమైన ప్రజాదరణ పొందుతుంటు మరియు వాటి విక్రయము అభివృద్ధి చేయుటకును యేర్పాటు చేయబడినది. ఎంట్రీ ఫీజు లేదు.

మీరు చేయవలసినది యేమనగా

పైన చూపబడిన గళ్ళలో 9 (తొమ్మిది) నుండి 24 (ఇరవైనాలుగు) వరకు గల అంకెలను అడ్డంగా నిలువుగా లేక ఎదురెదురుమూలలు ఎట్లు కూడినా మొత్తం 66 (అరవై ఆరు) వచ్చునట్లు చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రమే ఉపయోగించవలెను.

మీ ఎంట్రీ నేడే పంపండి. పోటీ ఆఖరు తేదీ 25—11—72

సహాయముకొరకు 62 మొత్తమగల నమూనా.

8	21	22	11
19	14	13	16
15	18	17	12
20	9	10	23

పోటీ నిబంధనలు & షరతులు

(1) ఎంట్రీలను పంపుటకు సాదాకాగితమును ఉపయోగించండి (2) ప్రమోటర్ల తీర్మానము భాయమైనది, చట్టబద్ధమైనది. ఈ పోటీ విషయంలో ఇది యొక్క ముఖ్యమైన షరతు. (3) ఎంట్రీల యొక్క సక్రమము ఆఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. (4) మూడవ బహుమతికి చెందిన బహుమతులు వగైరా యివ్వబడవు. (5) మొదటి బహుమతి అనగా ఆఫీషియల్ సొల్యూషనుతో సక్రమముగా కనుగొనబడిన ఎంట్రీకి ఒక టెలివిజన్ సెట్టు బహూకరించబడును. (6) రెండవ బహుమతి అనగా మా ఆఫీషియల్ సొల్యూషన్‌తో అడ్డంగా మూడు లైనులు సరిపోవు ఎంట్రీకి ఒక రికార్డు ప్లేయరు బహ

లోక్‌సభలో స్వరన్‌సింగ్ ప్రకటన

అధీనరేఖపై మరింత ఉన్నత స్థాయి చర్చలు: ఢిల్లీ సంకల్పం

న్యూఢిల్లీ, నవంబర్ 13: జమ్మూ, జమ్మూకశ్మీరులో వాస్తవాధిన రేఖ గుర్తింపుపై ధారల, పాకిస్తాన్‌ల మధ్య గల విభేదాలను పరిష్కరించుకునే విషయమై అధికార స్థాయి సంభాషణలు జరిపే విషయం ప్రస్తుతం పరిశీలనలో కలదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడిక్కడ సూచన గా తెలియజేశారు.

శ్రీ సింగ్ నేడు లోక్‌సభలో మాట్లాడుతూ, ఉభయ దేశాల మధ్య ప్రస్తుతం జరుగుతున్నవి సీనియర్ సైనిక కమాండర్ల స్థాయిలోనివని ఈ సంభాషణలను మరింత ఉన్నత స్థాయి కమాండర్ల సమావేశంలో జరిపించిలే బాగుంటుందని తాము భావిస్తున్నామని తెలిపారు. ఇది కూడా విఫలమైతే మరిన అధికారుల స్థాయిలోను, అవసరమైతే ప్రభుత్వ స్థాయిలోనూ సమావేశాలు జరుగవచ్చునని ఆయన అన్నారు.

అదీన రేఖ సమస్యపై పాకిస్తాన్ పెడ సరపు ధోరణి గురించి శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్, మరి నలుగురు సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి శ్రీ స్వరన్ సింగ్ మొదట సమాధానం ఇచ్చారు. ఆ తరువాత సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ పై విషయాలు తెలియజేశారు.

సిమ్లా, ఢిల్లీల ఒప్పందాల ప్రకారం వ్యాపులు జయారు చేయడం పూర్తి అయినదని, ద్వైపాక్షిక చర్చల ద్వారా మిగతా సమస్యలు కూడా పరిష్కారం కాగలవని ఆశిస్తున్నామని, ఒకటిన్నర మైళ్ల విస్తీర్ణం గల చిన్న ప్రాంతంపై వివాదం కొనసాగుతున్నదని ఇది పాక్ ఆదీనంలో కలదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

వాస్తవాధిన రేఖను ఉభయ ప్రభుత్వాలు ఆమోదించిన తరువాత సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో సేనలను అంతర్జాతీయ సరిహద్దులకు ఉపసంహరించడం పూర్తి చేయబడుతుంది.

ఫతేసింగ్‌కు పార్లమెంటు ఉభయ సభల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబరు 13 : లోక్‌సభ సమావేశంలో నేడు అకాలి నాయకుడు సంత్ ఫతేసింగ్‌కు, నలుగురు ప్రస్తుత సభ్యులు, మరి నలుగురు మాజీ సభ్యుల మృతికి సంతాపం తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సభ్యులు దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ప్రతి పక్ష నాయకులు ప్రసంగించిన తర్వాత, సభ్యులు లేచి నిముషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్రప్రజల కోర్కెల

సాధనకు కృషి

మంత్రి భాట్టం వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13 తాము విశాఖపట్నం వెళ్లి అంగీకరించిన పదమూడు రోజులకు తాము ముఖ్యమంత్రి దూతగా అక్కడకు వెళ్లినట్లు ఒక వార్త రావడం తమకు నిశ్చితంగా తోస్తోందని విద్యా మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇవాళ ఒక ప్రకటన చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇలా చెప్పారు : గ్రేటర్ హైదరాబాద్‌లో విశాఖపట్నానికి, ఆ జిల్లాకు సంబంధించిన మంత్రిగా నా విద్యుక్తధర్మంగా భావించి వెళ్లాను. ప్రజల, వివిధ వర్గాల భావాలు సేకరించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తేవడం నా కర్తవ్యమని నమ్మి ఆ పని చేశాను. నేను ముఖ్యమంత్రి దూతగా వెళ్లలేదు. అందరు చెప్పింది తెలుసు కోవడం, వారి కోర్కెలు అదే తీరున ప్రభుత్వ పెద్దలకు విన్నవించడం జరిగింది. అంతకు మించి నేను భావంలో నేను వెళ్లలేదు. ఆ భావం విఫలమైందనే ప్రశ్నలేదు. నేను అక్కడకు వెళ్లి తిరిగివచ్చిన పదమూడు రోజులకు నా ప్రయత్నం విఫలమైందనడంలో అర్థంలేదు. ఎవరికైనా వ్యక్తిగతమైన అభిప్రాయబేధాలు ఉన్నా, వాటిని ప్రధరించడానికి యత్నించడం రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా భావ్యంకాదని నా మనవి. ఆంధ్ర మంత్రులు పదిహేనుమంది ఆంధ్ర ప్రజల కోరికలని వీరు చెప్పారో, వాటి సాధనకు నేను యథాశక్తిని కృషి చేస్తాను''.

లాహోర్, నవంబర్ 13: నిన్న లాహోర్ లోనూ, పరిసర జిల్లాలలోనూ తీవ్రమైన భూకంపం సంభవించింది. అయితే ఆస్తినష్టం, ప్రాణనష్టం వాటిల్లినట్లు ఇంతవరకూ సమాచారమేదీ అందలేదు.

లోక్‌సభలో ప్రతిపక్షం పట్టుదల సఫలం

వాయిదాతీర్మానంతో ధరలపై చర్చకు సభాపతి అంగీకారం

న్యూఢిల్లీ,నవంబర్ 13: ధరల పరిస్థితిపై వాయిదా తీర్మానాల ద్వారా చర్చకు నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టగా సభాపతితో వారు ముప్పయి నిముషాల పాటు వాదోపవాదాలు జరిపిన అనంతరం ఆరూపంలో ఆ అంశంపై చర్చ జరుపవచ్చునని సభాపతి ప్రకటించారు.

ప్రతిపక్షాల సమిష్టి ప్రతిపాదనగా వచ్చే ఆ వాయిదా తీర్మానం రేపు మొదటి అంశంగా సభలో చర్చకు వస్తుంది.

ధరల పరిస్థితి పై చర్చ అవసరమని అంగీకరిస్తూ, ప్రతిపక్షం కోరికను అనుమతించడానికి సభాపతి అంగీకరించారు. అయితే ఒకే విధమైన తీర్మానాలపై నోటీసులు యిచ్చిన ప్రతిపక్ష వర్గాలు సమిష్టిగా ఒక తీర్మానం ప్రతిపాదించాలని ఆయన కోరారు.

నోటీసు యిచ్చిన వారిలో శ్రీ ఎన్. ఎం. బజర్జీ (సి. పి. ఐ.) ప్రథమ స్థానంలోవున్నారు. తీర్మానం ప్రతిపాదనకు సభ అనుమతి కోరవలసిందిగా ఆయనను కోరడం జరిగింది. అప్పుడు తీర్మానానికి మద్దతుగా ప్రతిపక్ష సభ్యులందరూ లేచి నిలబడ్డారు.

ధరల పరిస్థితి పై ఆర్థిక మంత్రి ప్రకటన జరిగే వరకు ఈ వాయిదా తీర్మానాల పై తమ నిర్ణయాన్ని వాయిదా వెయ్య వచ్చునని అంతకుముందు సభాపతి అనగా సభలో గందరగోళం చెలరేగింది.

ప్రతిపక్ష సభ్యులందరూ వెంటనే లేచి నిలబడి అలాంటి పద్ధతి ఆమోదించరాదంటంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంప్రదాయాన్ని ఆమోదిస్తే, ప్రభుత్వం తన ప్రకటనను సభాకార్యక్రమ జాబితాలో ఎల్లప్పుడూ చేర్చుకొనడం వాయిదా తీర్మానాలను చెత్తబుట్టలో పడవెయ్యడం జరుగుతుందని వారుఅన్నారు.

వాయిదా తీర్మానాలనేవి కేవలం ప్రభుత్వం నుంచి సమాచారం రాబట్టుకోవడానికిమాత్రమే ఉద్దేశించబడలేదని, వాటిలో అభిశంసనకూడా కొంత వుంటుందని అందువల్ల వాటికి ప్రాధాన్యం యివ్వాలని వారు పేర్కొన్నారు.

ఎం. ఎల్. ఏ. లకు ఉత్కళ కాంగ్రెసు విజ్ఞప్తి

భువనేశ్వర్, నవంబరు 13 : కాంగ్రెసులో చేరిన ఉత్కళకాంగ్రెసు శాసన సభ్యులందరు తిరిగి మాతృసంస్థలో చేరాలని ఉత్కళ కాంగ్రెసు సర్వసభ్య మండలి నిన్న ఆదేశించింది.

శ్రీ బిజూపట్నాయక్ అధ్యక్షతన నిన్న ఉత్కళ కాంగ్రెసు సర్వసభ్య మండలి రిక్విజిషన్ సమావేశం జరిగింది. తమపార్టీ శాసన సభ్యులందరూ కాంగ్రెసులో చేరాలని జూన్ 9వ తేదీన పార్టీ చేసిన తీర్మానాన్ని కూడా నిన్నటి సమావేశం ఆంగీకరించలేదు.

కాంగ్రెసులో చేరిన ఉత్కళకాంగ్రెసు కార్య నిర్వాహకులు యితర సభ్యులు తిరిగిమాతృ సంస్థకు రావాలని కూడా నిన్నటి సమావేశం కోరింది.

నిన్నటిసమావేశానికి రాష్ట్రంనలుమూలల నుండి వెయ్య మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు.

విశాఖపట్నంలో

ఇద్దరు విద్యార్థుల ఆమరణనిరాహారదీక్ష

విశాఖపట్నం, నవంబరు 13: ఇద్దరు కళాశాల విద్యార్థులు శాంతారావు, నాగేశ్వరరావులు నిన్న సాయంత్రం నుండి ఇక్కడ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించడంలో 18 రోజులుగా సాగుతున్న ముల్కీ నిబంధనల వ్యతిరేకోద్యమం పరాకాష్ఠకు చేరింది.

మూడు రోజులుగా విశాఖపట్నం జిల్లాలోని పలుప్రాంతాలలో అంచెలవారీ నిరాహార దీక్షలు సాగుతున్నాయి.

ముల్కీ నిబంధనల సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కాల వ్యవధి కోరడంతో ఆమరణ నిరాహారదీక్షలు ప్రారంభమైనట్లు తెలుస్తున్నది.

ముల్కీ నిబంధనల రద్దు చేయడానికి ముఖ్యమంత్రి సుముఖులుగా లేరని, రాష్ట్రములో మూడింట రెండు వంతుల జనాభా అభిప్రాయాన్ని ఆయన గౌరవించడం లేదని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. ముల్కీ నిబంధనలకు అనుకూలంగా తెలంగాణాలో ఆందోళన ప్రారంభం కావడం ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రలో రెండవ శ్రేణి పౌరులుగా ఉంటారన్నది తెలియజేస్తున్నది. సమైక్యతను గూర్చి మాట్లాడే ప్రధాన మంత్రి సమైక్యతకు భంగం కలిగించే ముల్కీ నిబంధనలు బండించకపోవటం పట్ల విద్యార్థులు ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు.

ఈ వివక్షత, అన్యాయాల దృష్ట్యా ఆంధ్ర మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు పదవులలో ఉండడం సమంజసం కాదని విద్యార్థులు అంటున్నారు.

ముల్కీ నిబంధనలు వెంటనే రద్దుపరచాలని లేదా రాష్ట్రాన్ని విడదీయాలన్నది విద్యార్థుల కోర్కె. ఆంధ్రుల ప్రయోజనాలను ఇప్పటి పుచ్చుకొనే రీతిలో వ్యవహరిస్తున్న ఆంధ్ర రాజకీయవేత్తలను వారు విమర్శిస్తున్నారు.

ఒకరిద్దరికి పదవులాదు

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు సంబంధించి ప్రస్తుత సమస్యను పుస్కరించిన ఒకరు లేదా ఇద్దరు నాయకులకు ఆ సమస్యను ఉద్యోగులు వాయకుల పదవులిచ్చినంతమాత్రాన తెలుగు యువజన సమితి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి రిజర్వేషన్లు కాన్పి వర్గాల ప్రజలకు ఉండరాదన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో సమైక్య రాష్ట్ర పరిరక్షణకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలను స్వేచ్ఛామండలాలు గానించాలన్నారు.

సమస్య పరిష్కారం ఒకరిద్దరి చేతులలోకి వదలరాదని మంత్రులందరిని కూడా అభ్యర్థిస్తూ తీర్మానం చేశారు.

విశాఖపట్నం ,శ్రీకాకుళం జిల్లాలకు చెందిన నాయకులలో ముల్కీ నిబంధనల అమలు సమస్యపట్ల ఏకాభిప్రాయం వ్యక్తం కావడం లేదని తెలుస్తున్నది. వీరి వైఖరి అసలు సమస్యకు దెబ్బతగిలే ప్రమాదంగలదని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు భావిస్తున్నారు.

సంతకాలు చేయని ముగ్గురు మంత్రుల వైఖరివల్ల ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు సంతృప్తి వ్యక్తపరచనట్లు గోచరిస్తున్నది.(క్యువి)

ముఖ్యమంత్రిప్రభృతుల ఢిల్లీ ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

గాడా ఉద్యోగ సంఘాలవారు అభిప్రాయపడుతున్నారు.

హైదరాబాద్ పరిస్థితి

హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం గనుక అక్కడ తమకు సమాన హక్కులు కావాలని ఆంధ్రమంత్రులు కోరగా, అది తెలంగాణా ప్రాంతంలోనే ఉన్నది గనుక దోంబాయి పట్టణం లేని మహారాష్ట్ర రాష్ట్రం ఎల్లా ఉంటుందో అలాగే హైదరాబాదు లేని తెలంగాణా ప్రాంతం పూర్ణాన్ని స్వీకరించగలదని తెలంగాణా మంత్రులు వాదిస్తున్నారు. తెలంగాణా ప్రాంత రక్షణకు అష్టసూత్ర ప్రణాళికను ప్రవచించి ప్రధాన మంత్రి ఇచ్చిన అభయమును ఈ విధంగా ఉపసంహరించుకోగల్గరా అని కూడా అడుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ప్రభుత్వ లాయర పూర్వముప్పదానికి ఆరుచెట్లు పెరిగి తెలంగాణా భూతాకు జమ అవుతున్నా, ఈ భాగం ఆంధ్ర, ఆ భాగం తెలంగాణా అని ఏ విధంగా నువిడదీయలేమనీ, తమకు నగరంలో ఇప్పుడున్న ప్రత్యేక సౌకర్యాలు తగ్గించడం ఏమాత్రం కూడదని తెలంగాణా మంత్రులు అంటున్నారు. ముల్కీ నిబంధనలు చెల్లవని హైకోర్టు యిచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు ముఖ్యమంత్రి అప్పీలుదాఖలుచేసినప్పుడు ముఖ్యమంత్రిఎందుకు తమను సంప్రదించలేదని ఆంధ్ర మంత్రులు అప్పుడే ఎందుకు అడగలేదనీ, ఎందుకు నిద్రపోతున్నారనీ, ఇప్పుడు అత్యుత్పత్త న్యాయ స్థానం తీర్పు వచ్చాక దానికి కట్టుబడి ఉండడానికి బదులు ఒక పెద్దరగడ లేవదీయడం వృథా కంటశోష కాగలదని, తమ హక్కులను రక్షించే బాధ్యత కేంద్రంపైనే ఉన్నదని చెబుతున్నారు.

హైకోర్టు ముల్కీ నిబంధనలను కొట్టివేసినప్పుడు ప్రభుత్వం అప్పీలుకు వెళ్లరాదు, అన్యాయం జరిగిందని ఎవరన్నా భావిస్తే ల ఉద్యోగే సుప్రీం కోర్టుకు వెళ్లవచ్చని పూర్వ ముఖ్యమంత్రి ఆ కాలంలో నిర్ణయించినట్లు అప్పటి ప్రధానకార్యదర్శి ఇప్పుడు చెబుతూ వస్తున్నారు. పూర్వ ముఖ్య మంత్రి శాసనసభలో బహిరంగంగా ముల్కీ నిబంధనలు అమలుచేసితీరుతామని చెప్పి నందువల్లనే, వాటిని కొట్టివేసినప్పుడు సుప్రీం కోర్టుకి అప్పీలుకు వెళ్లడం జరిగిందని ముఖ్య మంత్రి తమ సహచరులకు చెప్పారు.

సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, ఉమ్మడికార్యాలయాలలో 2: 1 నిష్పత్తిలో ఉద్యోగాలు ఇవ్వాలనే ఒప్పందానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని తెలంగాణా మంత్రులు, నాయకులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో నిర్ణయం చేయడానికి ఇష్టంలేక, మీరోమీరే పర్దుకోండని ఇచ్చిన సలహాను అనుసరించి ఉభయప్రాంతాల నాయకులు రాజధానికి వచ్చినా, నాయకులు బహిరంగంగా చేసే ప్రకటనలలో ఒక్క అడుగు అయినా ముందుకు వెళ్లలేదు. మధ్యవర్తిత్వానికి అంగీకరించాలని ఎవరికైనాటన్నా, బహిరంగంగా వారు చేస్తున్న ప్రకటనలకు అర్థం నిన్నంగనుక ధైర్యంగా సైకిళ్లకెక్కున్నారు. తరచుకు అనురుసారి ఢిల్లీలో అందరినీ కూర్చోబెట్టి, ఉభయప్రాంతాల నాయకులను ముల్లీ మాట్లాడుకోమని, తత్ఫలితంగా కేంద్రం చేసే ప్రకటన ఉభయ ప్రాంతాలకు కొన్ని కొన్ని అంశాలలో అసంతృప్తికరంగానే ఉండగలదని ఇక్కడి రాజకీయ వర్గాల వారు భావిస్తున్నారు.

ఆంధ్ర మంత్రులు పదిమంది ఆంధ్రుల హక్కులు ఫలానా అని చెబుతూ ఒక ప్రకటన చేశారు. అయితే అందరికీ తృప్తికరమైన పరిష్కారం ముఖ్యమంత్రి సాధిస్తారని తాము విశ్వసిస్తున్నట్లు ఆ విజ్ఞప్తిలో కొనియాడుతూ చెప్పారు. ఆ పదిమంది పక్షాన నలుగురు మంత్రులు ముఖ్యమంత్రికి ఇచ్చారు. అదే రోజు మరి ముగ్గురు ఆంధ్ర మంత్రులు వారువెళ్లిపోయాక ముఖ్యమంత్రిని కలిసికొని వచ్చారు. వీరిలో లేని ఇద్దరు ఆంధ్ర మంత్రులు తమ విజ్ఞప్తిలోని అంశాలతో ఏకీభవించారని పదిమందిమంత్రులపక్షాన విజ్ఞప్తి ప్రతిని పత్రికలకు విడుదల చేసినవారు చెప్పారు. అది విడుదలయిన సాయంత్రమే విడిగా కలిసిన ముగ్గురు మంత్రులు తమను సంతకాలు పెట్టడానికి అక్కడకు రమ్మని వ్యక్తిగత కక్షవల్ల లోపలకువెళ్లిన నలుగురు తమను అక్కడ కూర్చోబెట్టి వెళ్లిపోయారనీ తాముకూడా విజ్ఞప్తి తయారయినప్పుడు మిగితా ఆంధ్ర మంత్రులతో కలిసి ఉన్నాము గనుక తమదగ్గర ఉన్న ప్రతిపై తాము ముగ్గురం సంతకాలు పెట్టి ముఖ్యమంత్రికి అదేరోజు ఇచ్చివేశామనీ రాత్రి ప్రకటించారు. సంతకాలు పెడతామని వచ్చినవారు తమతోకూడా వచ్చి ఉండవచ్చనీ, వస్తున్నామని లోపలకు రాక విడిగా కలవడంలోని అంతరార్థాన్ని ప్రజలే గమనించాలనీ పది మంత్రులలో ఒకరన్నారు. తమకు ఉండే జిల్లాలోని వర్గభావాలవల్ల ఆ నలుగురు మంత్రులు అలా ప్రవర్తించారని మిగతా ముగ్గురు మంత్రులు అన్నారు. ముఖ్యమంత్రి వద్దకు మొదట వెళ్లిన నలుగురు మంత్రులలోని ముగ్గురు మంత్రులు, తరువాత వెళ్లిన ముగ్గురు మంత్రులు మొత్తం అరుగురు ఒకే జిల్లాకు ఇద్దరు చొప్పున ఉన్నందువల్ల వచ్చిన స్థితిగా కనిపించింది. ముఖ్యమంత్రియే ఆ ముగ్గురిచేతసంతకాలుపెట్టిస్తామనిఅన్నారనీ వారు బయట కూర్చొన్నారని తాము చెప్పామనీ లోపలకు వెళ్లిన నలుగురిలో ఒకరు అన్నారు. తరువాత రాజధానికి తిరిగివచ్చిన ఇద్దరు మంత్రులు ముఖ్యమంత్రికి మిగతా వారిలాగే విజ్ఞప్తిమీద సంతకం పెట్టారు. ఈ గాథ చూస్తే ఆంధ్ర మంత్రులలోనే అభిప్రాయబేదాలు ఉన్నట్లు ప్రజలకు వెల్లడయింది. ప్రజల హక్కుల విషయంలో హామీలు బేదం లేదని వారు చెబుతున్నా, వారి ప్రవర్తనవల్ల వారంతా ఏకోన్ముఖంగా పోవడం లేదని తేలుతోంది.

ఆంధ్ర మంత్రుల ప్రకటన ముఖ్యమంత్రికి సంకటస్థితి తెచ్చి పెట్టింది. శ్రీతం రోజు ముఖ్యమంత్రి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధిస్తారని విశ్వసిస్తున్నామని చెప్పిన పదిమంది మంత్రులు మరునాడు మధ్యాహ్నానికి వారికి బలా అని సర్వాధికారం ఇచ్చినట్లు కాదని బహిరంగ ప్రకటన చేయడమే దానికి కారణం. తమకు సర్వాధికారం ఇచ్చారని ముఖ్యమంత్రి ప్రకటన చేయడం వల్ల తాము ఆ విధంగా చేయలేదు గనుక ఆ ప్రకటన చేయవలసి వచ్చిందని పదిమంది మంత్రుల పక్షాన వినిపిస్తున్న వాదం. మేము పన్నెండు మందిమేనని వీరు చెప్పుకున్నప్పుడు మిగతా ముగ్గురు ఆంధ్ర మంత్రులకు కూడా కష్టం కలిగి, వారు వేరే ప్రకటన చేయడం వలసి వచ్చింది.

ఆమోదకరమైన పరిష్కారం వారు కనుగొంటారు అని పదిమంది మంత్రులు చేసిన ప్రకటన ముఖ్యమంత్రికి తమ ఎడ విశ్వాసం వెల్లడించినట్లే భావించారు. అయితే మరునాడు వివరణ వారికి కష్టం కలిగించినట్లు చెబుతున్నారు. ఒక పంక సర్వాధికారం ఇవ్వలేదంటూ, ముఖ్యమంత్రిలో మాకు పరిపూర్ణమైన విశ్వాసం ఉన్నదని వారంతా చెబుతూ అసలు ఉన్న తగాదా ముఖ్యమంత్రి పట్ల విశ్వాసానికి సంబంధించి కాదనడం చూసేవారికి, ఢిల్లీలోనివారికి కూడా విచిత్రంగానే కనిపిస్తోంది.

ఆంధ్ర మంత్రుల ప్రకటన తెలంగాణా మంత్రులను కూడా సంకటస్థితిలోకి లాగింది. ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి వారు మెమరాన్ పెట్టుకున్నారు. మేము కూడా తెలంగాణా ప్రజల హక్కులను బహిరంగంగా చెప్పవద్దా అని వారు అడిగారు. నిగ్రహంతో ఉండమని ఆయన వారికి సలహా ఇచ్చారు. వారినికూడా ప్రకటన చేయమని బయటవారి ఒత్తిడి వచ్చింది. తుదకు వారందరి పక్షాన ఒక మంత్రి, ''తెలంగాణా ప్రజల హక్కులను మేము విస్మరింపలేదు. అప్రమత్తులమై ఉన్నాము'' అని నిన్న ప్రకటన చేయక తప్పలేదు. ముఖ్యమంత్రిలో విశ్వాసమున్నదని ఆంధ్ర మంత్రులు అంటూనా, ఆయన అర్థించిన అధికారాన్ని ఇవ్వకపోవడం ముఖ్యమంత్రికి విచిత్రపరిస్థితి కల్పించింది.

అయినా ఆయన మంత్రివర్గంలోని మంత్రులకు సమష్టి బాధ్యత ఉన్నప్పుడు ఉభయ ప్రాంత మంత్రులకు మొదట్లో స్వేచ్ఛ ఇవ్వడం పొరపాటని కొందరు అన్నారు. ఇది ప్రాంతీయీకరణ వ్యవహారం గనుక స్వేచ్ఛ ఉండడం అవసరమని ముఖ్యమంత్రి ఉభయప్రాంత మంత్రులకు స్వేచ్ఛ ఇచ్చారని చెబుతున్నారు. అంతా ఒక్కమాట మీదే ఉంటే చూడడానికి ప్రజలకు బాగానే ఉండేది. కాని ఇక్కడ ఒక మాట మీద ఉండే పరిస్థితి కనిపించలేదు. మీ మంత్రులంతా ఒకమాటమీద ఉన్నారో, మీరు చెప్పిన దానికి కట్టుబడి ఉంటారా అని అరిష్టసవర్గము మంత్రుల ఛిన్న ప్రకటనలు చూసి అడిగిందంటే ఆశ్చర్యం లేదు. అయితే ముఖ్యమంత్రి నేను ఉభయ ప్రాంతాల మంత్రుల అభిప్రాయాలు తెలుసుకున్నాను . ఆంధ్రప్రదేశ్ అంతటికీ చెందిన ముఖ్యమంత్రిగా నా అభిప్రాయాలను ప్రధానమంత్రికి నివేదిస్తాను అని చెప్పినట్లు తెలుస్తోంది. ఆంధ్ర మంత్రుల పైభరి మొదట్లో ముఖ్యమంత్రికి దురవగాహనగా కనిపించినా, వారి భావం అయనకు తెలిసింది. ఏకీభావం కనిపించినా అంశాలు ముఖ్యమంత్రి పరిశీలించి ప్రధానమంత్రికి తమ నివేదికను ఇస్తారు. ఏకీభావం కుదరని అంశాలపై పెద్దలనే నిర్ణయించమని చెప్పవచ్చు. అంతా కాంగ్రెసువారే కనుక కాంగ్రెసు పెద్దల నిర్ణయాన్ని ఉభయ ప్రాంతాలవారు అమలు పరచుకోగలరని ఇక్కడ భావించబడుతున్నది.

సర్వీసుల ప్రాంతీయీకరణకు ఆంధ్ర ఎన్. జి. వో.ల విముఖత

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 13 : రాష్ట్ర ఎన్. జి. వో.లు ముల్కీల రద్దుకై అధ్యతన భావిలోనే తీవ్రతరమైన ఉధృతమైన ఉద్యమానికి పూనుకోనాలని, నిన్నఇక్కడ జరిగిన రాష్ట్ర ఎన్. జి. వో.ల సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించే సూచనలు తెలిశాయి.

ప్రత్యక్ష చర్యల రూపురేఖలపై వివిధ ప్రాంతాల ప్రతినిధులు మొన్నరాత్రి నుంచి యిక్కడ చర్చిస్తున్నారనితెలిసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు, పరిశీలకులు సుమారు 40మంది యిక్కడి ఎన్. జి. వో.ల భవనంలో సుదీర్ఘమైన సకూలంకషమైన చర్చలు జరుపుతున్నారు.

శ్రీ ఐ. బి. రామకృష్ణారావు అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. నిన్నరాత్రి తీర్మానం చేసిన దరిమిలా, ఎన్. జి. వో.ల ఉద్యమం తీరు వెల్లడి కాగలదని భావిస్తున్నారు.

కార్యవర్గ సమావేశంలో ప్రతినిధులు ముల్కీలను ఎంతమాత్రం ఆమోదించరాదని ఉద్గాటించటం మాట ఆటుంచి ముఖ్యమంత్రి సూచిస్తున్న ప్రాంతీయీకరణాన్ని కూడా పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలియవచ్చింది.

హైదరాబాద్ నగరంలో అందరికీ విద్యా ఉద్యోగాలకు సమానావకాశాలు ఉండి తీరాలని వారు కోరుతున్నట్లు తెలియ వచ్చింది.

ఏలూరు ఎం. ఎల్. ఏ., ఎన్. జి. వో.ల నాయకులు శ్రీవి. శ్రీరాములు యిక్కడేఉన్నారు.

ముల్కీ సంక్షోభంపై రాష్ట్ర జనసంఘ్ సూచనలతో తీర్మానం

విజయవాడ, నవంబరు 13: భారతీయ జనసంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు మొన్న నిన్న గుంటూరులో ఎం. ఎల్. సి. శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి అధ్యక్షతన జరిగాయి. ముల్కీ సంక్షోభం పై ఉభయ ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను క్షుణ్ణంగా పరిశీలించిన దరిమిలా ఒక తీర్మానం ఆమోదించారు. శాఖాధిపతుల కార్యాలయంలోని సచివాలయంలోని ప్రభుత్వ సంస్థలలోని, ప్రభుత్వకార్పొరేషన్‌లలోని సర్వీసులు తప్ప తతిమ్మా అన్ని సర్వీసులు ప్రాంతీయీకరణం చేయాలి. పైన పేర్కొన్న సర్వీసుల విషయంలో మాత్రం జనాభా ప్రాతిపదిక పై ఉభయ ప్రాంతాలకు అవకాశాలు యివ్వాలి. ఈ మేరకు సత్వరమే చట్టం రూపొందించాలి. ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు హైదరాబాద్‌లో చాలినన్ని అవకాశాలు కల్పించాలి. అదే తీర్మానంలో రాష్ట్ర జనసంఘం, మంత్రివర్గాన్ని సత్వరమే రద్దు తీసుకోవాలి ఆని లేదా రాజీనామా చేయాలని కూడా హెచ్చరించింది. ప్రభుత్వం అన్ని పార్టీల వారిని పిలిచి యీ సమస్య చర్చించి పుండాల్సిందని కూడా కార్యవర్గం గట్టిగా అభిప్రాయపడ్డది.

ముఖ్యమంత్రితో తెలంగాణా సిబ్బంది ప్రతినిధుల చర్చలు

హైదరాబాదు, నవంబరు 13 : ముల్కీ నిబంధనలపై, ఉత్పన్నమయిన పరిస్థితినిగూర్చి తెలంగాణా ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు కిన్న ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావును కలసుకొని సంభాషణలు జరిపారు.

—:o:—

ఉద్రిక్త వాతావరణంలో తమిళనాడు శాసనసభ సమావేశాలు

మద్రాసు, నవంబరు 13 : శాసనసభ సమావేశాల విషయంలో యింతకు మున్నెన్నడూ లేనంత ఆసక్తి ఉద్రిక్తత యీసారి తమిళనాడు శాసనసభశీతాకాలసమావేశాలవిషయంలో ఇక్కడ కనిపిస్తున్నాయి.

ఆగస్టులో తమిళనాడు శాసనసభ సమావేశాలు ముగిసిన తరువాత రాష్ట్ర రాజకీయాలలోఅనేకముఖ్యమైన సమాచార్యులు చవ్చాయి తిరుగులేని అధికారం చెలాయిస్తున్న డి. ఎం. కె. పార్టీ రెండుగా చీలిపోయింది.

శ్రీ ఎం.జి. రామచంద్రన్‌ను పార్టీ నుండి అక్టోబరు 10న సస్పెండ్ చేయడంతో పార్టీ చీలిపోయింది. అప్పటి నుండి కరుణానిధి మంత్రివర్గంపై తీవ్రమైన వ్యతిరేక ప్రచారం కొనసాగుతున్నది. మంత్రి వర్గంపై అవినీతి ఆరోపణలతో రాష్ట్రపతికి ఒక వినతి పత్రం సమర్పించబడినది.

రాష్ట్రంలో కరుణానిధి మంత్రివర్గాన్ని తొలగించాలని కోరుతూ యీ నెల 10వ తేదీన నగరంలో 7 లక్షల మందితో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది.

235 మంది సభ్యులుగల శాసన సభలో శ్రీ ఎం. జి. రామచంద్రన్ స్థాపించిన అణ్ణా డి. ఎం. కె. పార్టీకి 8 మంది సభ్యులు గలరు. లోగడ శాసనసభ సమావేశం జరిపినప్పుడు డి. ఎం. కె.కు 184 సభ్యులబలం ఉంది.

ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా బందరులో ఊరేగింపు

మచిలీపట్నం, నవంబరు 13: ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థులు జరుపుతున్న ఆందోళనలో భాగంగా విస్తృత పెద్ద ఊరేగింపు జరిగింది. రెండు గాడిదలపై యుద్ధరు వ్యక్తులను కూర్చోబెట్టి తప్పెట్లతో ఊరేగించారు. వారిలో ఒకరికి ''పి. వి.'' రెండవ వారికి ''భాట్టం శ్రీరామమూర్తి'' అని పేర్లు పెట్టారు.

'పి. వి. డవున్ డవున్' 'ముల్కీ డవున్ డవున్' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఆ తరువాత రిటర్నీస్ స్కూల్‌లో బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. సభకు విద్యార్థి నాయకుడు శ్రీ వి. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

ముల్కీ నిబంధనలు రద్దు చేయాలనీ, లేదా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనీ, విద్యార్థులు జరుపుతున్న ఆందోళన కొనసాగించాలనీ, వీరికితమ సహకారం పూర్తిగా వుంటుందనీ కూడా మాజీ శాసనసభ్యులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు, మాజీ ప్రభుత్వ స్పీకరు శ్రీ తురగా వెంకటరావు, బిల్లా యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ ఎన్. సుబ్బారావు , న్యాయవాదులు శ్రీ టి. బి. కోటేశ్వరరావు శ్రీ సి. ఎస్. సుబ్రమణ్య ప్రభృతులు సభలో ప్రసంగించారు. పేర్కొన

గంటల పంచాంగం

శ్రీ పరీధావి సం. కార్తీక శుద్ధ అష్టమి
1972 సం. నవంబరు 14 మంగళవారం
శుద్ధ అష్టమి రా. 10-15, ధనిష్ట రా. 1-43, శేషవర్జ్యం 6-43 కు.

నవంబరు 15 బుధవారం
శుద్ధ నవమి రా. 10-02, శతభిషం రా. 1-41, వర్జ్యం ప. 8-55 ల 10-31 కు.

శివశెంట సంతువపాద
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒడి లేకుండా యెవరినించి
పరవర యాప్రేయసుల తవ మనంబులకును దా
నొరులంతా నవి పేయతునికి
సదాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి సం. కార్తీక శుద్ధ అష్టమి
మంగళవారం

తీపి వెల

ప్రభుత్వంవారు ఇటీవలే ఫాక్టరీ మంచి బయటపడగానే చక్కెరకి ఉండే వెలకి ఒక కిలోగ్రాముకి 20 పైసలు పెరుగుదలకి అనుమతి ఇచ్చారు. దీని ఫలితంగా అంగడిలో జనానికి చక్కెర 'రేషన్' పకారం దొరికే వెల రు. 2—20 అయినా అవ వచ్చునని వనుకుంటున్నారు. కొంతకాలంగా పయిపైకి వెళ్లిపోతున్న ధరలని అగ్గిచటానికి ఈ నిర్ణయం తోడ్పడుతుందని అనుకోలేము. పంచదార నిరుపేద జనం అంతగా వాడకపోయినా దేశంలో ఇంచుమించు అన్ని వర్గాలవారూ ఈ పదార్థం తీపిని తమ ఆహారంలో ఒక భాగం చేసుకుంటున్నారు. జీవితంలో ఎంతో ప్రాముఖ్యత వహించే పండుగలకీ, శుభకార్యాలకీ, (మరణానికి సంబంధించిన విందులకి కూడా) చక్కెర ఉండాలి. దిని కొరత చాలా అసంతృప్తి కలిగిస్తుంది. ఇదంతా ఇలాగ ఉండగా ఆర్థికంగా కూడా పంచదార పరిశ్రమ ప్రభుత్వానికి వింతో ఆదాయం తీసుకు వస్తుంది. నిష్పయిజ మొదలయిన నుంకాలద్వారా ఈ పరిశ్రమ ఏడాదికి సుమారు రు. 150 కోట్లు చెల్లిస్తుంది. ఈ సుంకాలకి పరిపడే పంచదార ఉత్పత్తి సుమారు రు. 660 కోట్లు ఉంటుంది. దీనినిబట్టి చక్కెర వెలలో సుంకాల భాగం ఎంత ఉందో ఊహించవచ్చు. ప్రభుత్వంవారు అంతర్జాతీయ పప్పందం ఒకదాని ప్రకారం పంచదార విగుమతికి కూడా పూనుకున్నారు. 1970-71 కి సుమారు మూడు లక్షల పాతికవేల టన్నులు ఎగుమతిచేసి రు. 30 కోట్లు విదేశి మారకం సంపాదించి ఉండవచ్చునని అంచనా. ఎగుమతులకి సబ్సిడీ ఎంత ఉందో ఈ అంకెలు సూచిస్తాయి. ఈ సబ్సిడీల భారాన్ని మోసేది ఎవరు? ఈ ప్రశ్నకి సమాధానం అందరికీ తెలిసినదే! ఇన్నివిధాలుగా చక్కెర పరిశ్రమ లాభాలకి తోడ్పడుతున్న భారతదేశం ప్రజలు ఇప్పుడు 'రేషను' పంచదార వెలలో కనీసం పది శాతం వెల హెచ్చింపు భరించవలసి వస్తున్నది. 'బ్లాక్ మార్కెటు'లో లభించే చక్కెర వెల సంగతి గురించి వేరే చెప్పనవసరమేలేదు. 'ఒకరకం' చక్కెర వ్యాపారం విపరీతమయిన లాభాలు గడించటానికి ప్రభుత్వమే అంగీకరిస్తోంది. వెలలని అదుపులో పెడ్తామని నాయకులు తరుచు చేసే వాగ్దానాలకి వారి విధానాలు విరుద్ధంగా ఉంటున్నా యనటానికి పంచదార వెల హెచ్చింపు మరోక నిదర్శనం. కొన్ని దేశాలలో ఆహారపదార్థాలని సబ్సిడీ సహాయంతో తక్కువ వెలలకి అమ్మే ఏర్పాట్లు చేస్తారు ఆ దేశాల ప్రభుత్వాలవారు. మన ప్రభుత్వం ధోరణి దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంటున్నది.

దినఫలం

14-11-1972 మంగళవారం
శక సం. 1894 కార్తీకమాసం 23

మాతన వ్యవహారాలకు

నవంబరు 14 మంగళవారం — తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది.
15 బుధవారం — తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు

నవంబరు 14 మంగళవారం — తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. (ఉత్పాత యోగం మంచిదికాదు).
15 బుధవారం — తిథి మంచిదికాదు. నక్షత్రం సామాన్యం (మానసయోగం మంచిది)
(పర్వ్యముపు, దుర్ముహూర్తముమ గమనించవలెను).

మేషం:— మీ కంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహాయాన్ని కోరవలసి వస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. ఆశ్వినీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం:— వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం:— కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు సమస్యలు మిమ్మల్ని వ్యతిరేకిస్తాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం శ్రేయం బాగుంటుంది.

కర్కాటకం:—ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తిచేయడం మంచిది. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పెద్దవారితో గౌరవం లభిస్తుంది. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం:— ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పాంచవలసి వస్తుంది. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య:— ఈ దినం మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో మంచి లాభాలు లభిస్తాయి. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల:— సామాన్యమైన పనులకి కూడా మీరు యెంతో కృషిచేయవలసి వస్తుంది. సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ధైర్యకార్యాలు నెరవేరతాయి. చిత్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం:—అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కోర్టు వ్యవహారాలు బాగుంటాయి. అనూరాధా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు:—వృత్తి వ్యాపారాల్లో మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయాణం జనంగల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మకరం:—మీ వాక్చతుర్యమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. విశేష కార్యక్రమాల్లో పాల్గొంటారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం:—ఈ దినం మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాల్లో ప్రయాస కలుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

మీనం:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మహేష్

అనామక ఆంధ్ర సాహిత్యం

శుభరాము

అగ్రం-సమగ్రం-అసమగ్రం

ఈమధ్య నెవరో గాని అన్నారు: "మీ గొప్ప పుస్తకం బ్రహ్మాండంగానే వుంది. కాని, ఏదో అసంపూర్తిగా వున్నట్టు అనిపిస్తూందండీ!" అని.

అంటే— దాని భావం, సంపూర్ణంగా ఉన్నట్టనిపించడం లేదన్న మాట.

నిజమే. ఒక్కొక్కసారి వాకూ అలాగే అనిపిస్తూ వుంటుంది. అయితే— అసంపూర్తిగా ఉండటంలోనూ గొప్పదనం లేకపోలేదు. నా గొప్ప పుస్తకం మహాగ్రంథం కావటానికి ఇదీ ఒక కారణమే అంటాను.

మొన్నామధ్య— చదవటం మీద వరిచిన పుస్తకాల్లో 'అసంపూర్ణ రామాయణం' అని ఒకటి కనబడింది. కవి దాన్ని అసంపూర్తిగా వదిలెయ్యడం ఒక ఎత్తు, ఆ ప్రతిలో చివరి పేజీలు చిరిగి పోవటంతో ఆ 'అసంపూర్తి'కి ఇంకా అందం వచ్చిందనిపించింది.

చిలకమర్తివారి 'గణపతి'ని పూర్తి చెయ్యక వదిలెయ్యడంలోనే ఎంతో ప్రాముఖ్యం వచ్చింది. 'బారిస్టర్ పార్వతీశాన్ని' మొక్కపాటివారు లండన్‌లో దిగబెట్టి, మొదటి భాగంతోనే ముగింపు అనుకోమనడం చక్కటి వస్పెన్సు ఇచ్చింది.

కనుక— నా గొప్ప పుస్తకాన్ని నేను అసమగ్రంగా వదిలి పెట్టడంలో ఏదో ఒక మహత్తరమయిన ఐడియా ఉండి వుంటుందని పాటకులు గ్రహించే వుంటారు.

భక్తాగ్రేసరుడయిన పోతనామాత్యుడు— భాగవతాన్ని రాయడమేమో పూర్తిగానే రాశాట్ట. కాని, దాన్ని దాచిపెట్టి దాచిపెట్టి చెదలు పెట్టేశాట్ట. కాగా— భాగవతం అసంపూర్ణమయింది. అసంపూర్ణత, వల్లనేకబోలు అంతటి మాధుర్యం.

భాగవతం అసంపూర్తిగా వుండటం కొందరికి ఇష్టం లేకపోయింది. ఈ అయిష్టంతో దాన్ని పూర్తి చేశారేమో, దాని కమ్మదనం కాస్తా దెబ్బ తింది—అన్నారు పరిశోధకులు.

ఆ మాటకొస్తే — మహాభారతాన్ని మాత్రం మన పూర్వ కవులలో ఎవడు పూర్తిగా రాశాడు, చెప్పండి? ముగ్గురు కవీశ్వరులు చేరి, నాలుగు ముక్కలుగా చేసుకుని, తలో కాస్తా రాయడంవలనే భారతం నవరసభరితంగా తయారయింది.

పేకాట వంటి ఆటలూ, క్రికెటు వంటి క్రీడలూ కూడా చివరికి వచ్చే సరికి— అంటే జయాపజయాలు తెలిసే ముందు మంచి రక్తి కడతాయి. గెలుపు తెలిసిపోగానే ఆ ఆనందమూ, సంతృప్తీ హరించిపోతాయి. 'నే ముందే చెప్పానుగా?' అంటూ చప్పరించేస్తాం.

అదే విధంగా, రచనా వ్యాసంగంలో 'బ్యూటీ' అనబడే అందమంతటికీ మూలకందం సస్పెన్సే.

పెళ్లికి— నా చిత్రతనంతో ఒక మేష్టారుండేవారు. ఆయన జబే సస్పెన్సు మాష్టారు.

"ఒరే అబ్బాయిలూ!— మీ రీ లెక్క అన్నీ గబగబా చేసెయ్యండి, పీకో మంచి కథ చెప్తా" అనేవాడు. ఏం కథ చెబుతాడో నని మేం ఒకళ్లని చూసి ఒకళ్లం గమ్మున లెక్కలు చేసేసేవాళ్లం.

తీరా చూస్తే, ఆయనగారు—
'అనగనగనగా ఒక రాజా...

ఆ రాజుకి ఏడుగురు కొడుకులూ...' అని మొదలెట్టేవాడు. ఎవరికి తెలియదు. ఈ కథ?— ఇంతోటి కథకి అంత సస్పెన్సా? —వ!—

కనుక— పాటకుణ్ణి ఆకట్టడానికి సస్పెన్సు ఉండాలి. సస్పెన్సుండాలంటే రచన కాస్త అసమగ్రంగానే ఉండాలి.

ఈ పుస్తకంతోనే, ఇప్పుడు నా మహాగ్రంథాన్ని— నా గొప్ప పుస్తకాన్ని నేను రాశాలో అసంపూర్తిగా—అసంపూర్ణంగా—అసమగ్రంగా— రచించానని గ్రహించారు కదా? —అది చాలు.

లేదు ఎప్పుడయినా— ఎవరయినా మీపుత్రుల బయల్దేరి, ఈ నా—నా ఈ మహాగ్రంథాన్ని పూర్తి చెయ్యటానికి పూనుకుంటారేమో!— అటువంటి పని మాత్రం చెయ్యకండి, ఎవర్నీ చెయ్య విస్తకండి. ఇదే నా కోరిక.

మనవి

'మా ఊరి సమస్య' శీర్షికకి రాసేవారందరూ తమలేఖలని వీలయినంత క్లుప్తంగా పూర్తిగా తెలుగు లిపిలో వ్రాయు ప్రార్థన. —సం.

ఒంగోలు

చిన్న వ్యాపారస్థుల సమస్యలు

చిన్న వ్యాపారస్తులు ఎదుర్కొనే సమస్యలలో ముఖ్యమైనది "లేబర్ ఆక్టు" ఈ ఆక్టు వలన ఒక్క వ్యాపారస్తులే కాక పట్టణ ప్రజలు కూడా అన్ని రకాలుగా యిబ్బందులు పడవలసి వస్తున్నది.

ఈ చట్ట ప్రకారం ప్రతి వ్యాపార కేంద్రం ఉదయం 8.30 లోపు, రాత్రి 8.30 తరువాత తెరువరాదు. అలాగే ప్రతి ఆదివారం తప్పనిసరిగా మూయవలసినదే. దీనివల్ల చిన్నవ్యాపారాల మీద జీవము గడుపువారికి, వ్యాపారమునకు కాలవ్యవధి తక్కువగా వున్న కారణంగా, తమకు నిత్య జీవితానికి సరిపడే ఆర్థిక వనరులు ఏర్పాటు చేసుకొనుటకు వీలు కలుగటంలేదు. అలాగే 'కూలీలు' తమ నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకొనుటకు కూడా వీలులేకపోవటం సంభవిస్తున్నది. ఇదివరలో వ్యాపారస్తులు వారంలో తమకు అనుకూలమైన రోజు సెలవు దినంగా పెట్టుకొనటం జరుగుతూ వుండేది. పైగా కాలపరిమితి (గుమాస్తాలు లేనివారికి) కూడాలేదు: దానివలన వ్యాపారస్తులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కావలసిన అవసరం లేకున్నది.

నేను ఆంధ్రపత్రిక విలేఖరిగా కొంత మంది వ్యాపారస్తులను కలసినపుడు వారు ఈ విధంగా తెలియచేస్తున్నారు:—

ఫ్యాన్సీ వ్యాపారస్తులు : తమ వ్యాపారం పూర్తిగా విలాస వస్తువుల మీద ఆధారపడి వుంటుందని, గత మూడు సంవత్సరముల నుండి ఏర్పడ్డ దుర్భిక్ష పరిస్థితులు వలన ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిపోయిన కారణంగా తమకు వ్యాపారాలు పడిపోయిందని, దీనికి తోడు "లెబర్ ఆక్టు" కాలపరిమితి వలన తాము (గుమాస్తాలు లేకపోయినా) తప్పనిసరిగా మూసివేయవలసి వస్తున్నదని, దీని వలన తమకు కొంత వ్యాపారం జరగక పోవటానికి అవకాశం వుందని అన్నారు.

ఇక తాము వ్యాపారం చేసినా, చేయకపోయినా, వ్యాపారాలు సక్రమముగా జరగకపోయినా, అమ్మకపు పన్నువారు మొదట నిర్ణయించిన ప్రకారం ప్రతినెల ముందుగా అమ్మకపుపన్ను కట్టటం తప్పటం లేదని, ఇక అమ్మకపు పన్ను ఆఫీసుకు పోతే, ఆరోజు తాము ఆఫీసు నుండి ఎప్పుడు బయట పడేది తెలియటం లేదని, దీని కారణంగా ఆ రోజు వ్యాపారం పోయిందని వారు తెలియచేస్తున్నారు.

బట్టల దుకాణాలు : బట్టల వ్యాపార కేంద్రాలు గత 3, 4 సంవత్సరముల నుండి ఎక్కువయిపోయినాయని, దానికి తోడు 1969 నుండి ఈ ప్రాంతములో ఏర్పడ్డ కరువు వలన అన్ని తరగతుల ప్రజానీకానికి కొనుగోలు శక్తి చాలా వరకు తగ్గిందని, గత సంవత్సరం పొగాకు సంట వచ్చిన పరిస్థితులు వలన తమ వ్యాపారాలు అన్నివిధాలుగా దెబ్బతిన్నాయని అన్నారు. ఇదికాక బట్టలలో ప్రతి రోజు ఒక కొత్త సమానాలు రావటం వలన ఎక్కువ సరకు నిలబడి, పెట్టుబడి పెరుగుతూ వుండటం, టోకు వ్యాపారస్తులకు సక్రమముగా బిల్లులను చెల్లించలేక అధిక వడ్డీలు కట్టవలసి వస్తున్నారని, ఇక బట్టల కొట్లు ఎక్కువ అకంకారం చేయటం విధిగా అవుతున్నది. ముఖ్యంగా కరెంటు ఖర్చు ఎక్కువగా వుంటుంది. దీనికి తోడు ప్రస్తుతం వున్న కరంటు కోత మూలకంగా మరీ ఖర్చు ఎక్కువ అవుతున్నదని, ప్రతి కొట్టువారు కనీసం 2 నుంచి 10 వరకు గుమాస్తాలను విధిగా భరించవలసి వస్తున్నది. పై కారణాల వలన తమకు అన్నివిధాల నానాయాతన పడుతున్నామని, ఇదేవిధంగా మరికొంత కాలం పరిస్థితులు మారనట్లయితే చాలా వ్యాపార కేంద్రములు మూయటం కూడా సంభవించవచ్చని వారి బాధలను వ్యక్తం చేశారు.

—భీమరాజు రామచంద్రరావు.

భక్తరంజని

విశ్వాసం

ఊళ్లో ఒక వైద్యుడు ఉండేవాడు. అతనికి ఒక శిష్యుడు ఉండేవాడు వైద్యానికి మూలికలు అవసరమైనప్పుడు శిష్యుడు ఆ ఊరికి కొంచెం దూరంలోవున్న అడవిలోనికి వెళ్ళి మూలికలు తెస్తుండేవాడు.

ఒకనాడు మూలికలకోసం మామూలుగా అడవిలోనికి వెళ్లిన శిష్యుడు తిరిగి రావడం ఆలస్యం అయింది.

శిష్యుడు తిరిగి రాగానే అతన్ని 'యెందుకింత ఆలస్యమైంది?' అని వైద్యుడు ప్రశ్నించాడు.

'దారిలోవున్న యేరు పొంగింది. అందువేత నీరు తీసివరకూ అక్కడ ఉండవలసి వచ్చింది' అని సమాధానం చెప్పాడు శిష్యుడు.

'దానికోసమే అక్కడ ఉండిపోయావా? శివనామాన్ని స్మరించినట్లయితే 'సంసారం' అనే సముద్రాన్నే దాటవచ్చునుకదా! ఈ చిన్న యేరు ఒకలెక్కా?' అన్నాడు వైద్యుడు యాదాలాపంగా.

శిష్యుడు ఆ మాటలు విని ఊరుకున్నాడు.

కొన్నాళ్లు అయిన తరువాత శిష్యుడు మూలికలకోసం మామూలుగా అడవికి వెళ్లాడు. ఆ సమయంలో పెద్ద వర్షం కురిసింది. అయినా శిష్యుడు అడవినుంచి త్వరగానే తిరిగివచ్చాడు.

అతన్ని చూసి 'వర్షం కురిసింది కదా! దారిలో యేరు పొంగలేదా?' అని వైద్యుడు ప్రశ్నించాడు.

'పొంగిందండి, కాని మీరు చెప్పినట్లుగా శివనామస్మరణ చేస్తూ యేటిమీద నడిచివచ్చాను' అన్నాడు శిష్యుడు.

ఆ మాటకు వైద్యుడు ఆశ్చర్యపోయాడు. 'శివనామస్మరణ చేస్తూ తన శిష్యుడే నీటిమీద నడచినప్పుడు, తనుమాత్రం యెందుకు నడవకూడదు? అని వైద్యుడు తనలో అనుకున్నాడు.

వైద్యుడు శిష్యుణ్ణి వెంటబెట్టుకొని యేటివరకు వచ్చాడు.

శిష్యుడు 'శివా! శివా!' అంటూ నీటిమీద నడుస్తున్నాడు.

వైద్యుడు అది చూసి వంచె యెగగట్టి 'శివా! శివా!' అంటూ తను కూడా నీటిలోనికి దిగాడు.

అతను నీటిలో మునిగిపోయాడు కాని తేలలేదు.

అప్పుడు శిష్యుడే అతణ్ణి పట్టుకొని ఒడ్డుకు తీసుకొనివచ్చి 'గురువుగారూ! మీరు 'శివా! శివా! అంటూ యేట్లో దిగేటప్పుడే వంచె యెగగట్టారు. మీకు శివనామంమీద పూర్తిగా విశ్వాసం లేదన్నమాట' అన్నాడు.

ఆ మాటకు వైద్యుడు సిగ్గుపడ్డాడు.

—మహేష్.

న్యాతంత్ర్య సమర యోధులు-తామ్రపత్రాలు

ఆర్యా! ఇందిరాగాంధీ ప్రభుత్వం యిప్పటికి 25 సంవత్సరముల్లో స్వరాజ్యము వచ్చిన అనంతరం సమర యోధులను గుర్తించుట ముదావహం—

యీ సమర యోధులు ఒకే సమస్యపై జైలుశిక్ష అనుభవించారు. వీరిలోకొందర్ని ఢిల్లీలో మరికొందర్ని రాజధాని నగరములలో, జిల్లా, తాలూకా ముఖ్యకేంద్రములలోను యీతాత్రు పత్రాల బహూకరణ జరుగనున్నట్లు తెలియు చున్నది. ఈవిధంగా సమర యోధులంతోనే వర్గ విభజన జరుగుతుంటే దరిద్ర హూనానే సమస్య తో అందర్ని సమానము చేయాలనేదిఎంతవరకూ నిజమో అర్థమగుచున్నది. 6 మాసాల క్రిందట ప్రకటించిన ఫ్రీడమ్ పథకం క్రింద చాలా మంది యోధులు దరఖాస్తు చేసుకొన్నారు. యిప్పటికీ వీరిలో చాలా మంది స్వర్గస్తులు అగుచున్నారు. గావెంటనే యీ రెండు కార్యక్రమములు జనవరి 26వ తేదీనాటికైనా జరుగునట్లు ప్రభుత్వం తొందరగా ఆర్డర్లు జారీ చేయగలదని భావిస్తాను.

కోమారి రామరాయవర్మ,
కార్యదర్శి తణుకుతాలూకా స్వతంత్ర సమర యోధుల సంఘం.

తా. గూ. ప్రభుత్వ వైద్యశాల

ఆర్యా,

ఈ రోజున 'పాఠకుల' లేఖలు శీర్షికలో తాడేపల్లి గూడెం, ప్రభుత్వ వైద్యశాల నిర్వహణ గురించి ఈ విషయాలు కూడా ప్రభుత్వం గమనించటం అవసరం.

స్థల నిర్వహణకు అనుమతి నిధి స్థీకరణ కమిటీకి ఎంత మాత్రం సంబంధం లేదు. అయినా యిటీవల జరిగిన కమిటీ సమావేశములో పురపాలక సంఘ చైర్మెన్ ప్రొద్బలంతో ఆర్ టి. సి. డిపో వద్ద స్థలం సిఫార్సు చేయించి కమిటీ ముందు వుంచారు. చర్చ అనంతరం కలెక్టరు ఆమోదానికి తోడ్పడి తీర్మానం ఆమోదించబడింది. స్థల నిర్ణయం, ఎన్నాళ్ల అనేది అధికారులు చేయటంలో సమంజసంగా వుంటుంది కాని ఏ ఒక వర్గం చేయటం సబబుకాదు. అయినా రు. 1, 00, 000 లక్ష్యం ముందుగా రు. 3—00 ఆనంతరం అభివృద్ధికి రు. 16—00లమవరం అని ప్రభుత్వం ఆదేశించింది. యిందులో ప్రభుత్వ అధికారుల ఒత్తిడిఆనేది ఎంత మాత్రంలేదు. ఒపికతో వుంటే సరియైన నిర్ణయమే జరుగుతుంది. భవనాల శంఖుస్థాపన చేయటమే ప్రధానంకాదు. ప్రజల, ప్రభుత్వఫలుల సక్రమంగా ప్రజలకు ఉపయోగ పడడమేఅవసరం—స్థలంలేదు—విరాళముయిస్తానని ముందుకు వచ్చినవారు వితరణ శీలురు శ్రీ టి. కె. గోయంకాతప్ప—వేరే ఎవ్వరూ లేరు. ఈ సందర్భంలో ప్రజలు యింకొక మార్గంలో ఆలోచనకు దారితీసే ప్రయత్నం చేయటం శోచనీయం. —"అరుణశ్రీ"—

క్రైస్తవులురాజ్యాంగం యిచ్చిన రక్షణ

ఆర్యా,

భారతదేశంలో ప్రజలు వివిధ మతాలను అనాదిమంచి అనుసరించుచున్నందులో ఆయా పుస్తుల బట్టి క్యూల వ్యవస్థను నిర్మించుకొని నిత్య జీవితములో వాటిని తప్పక అమలు జరుపుచున్నారు. అయితే ప్రభుత్వము మాత్రం విభిన్న మతాలు, కులాలుగల మనదేశంలో మతమాలేక కులము అనే సమస్యలేక లవుకిక విధానాన్ని కలిగి వుండాలి. లేని పక్షము వివిధ మతాలుగలిగి కరుడు గట్టిన కుల వ్యవస్థగల మన దేశంలో సాంఘిక సుస్థిరతనూ, సామరస్యాన్ని కల్పించ సాధ్యపడక పోవచ్చును. అప్పుడు యితర మతావలంబికులతోను, తృప్తికరింపబడి, యితర కులాలతోను భయాందోళనలు కలుగ వచ్చు. అందువల్ల పరస్పర ద్వేషము పెరిగి వివిధ మతాలు, కులాలు, మధ్య ఘర్షణకు దారి తీసి అరాజకము పెచ్చు పెరుగవచ్చు. కనుకనే మన రాజ్యాంగ నిర్మాతలు మతప్రమేయములేని సాంఘిక సమాన దృక్పథంతో రాజ్యాంగమును రూపొందించి అన్ని మతాలకు పరి పూర్ణ స్వేచ్ఛను ప్రభావం చేసినారు. రాజ్యాంగములోని మత సంబంధాలుగల కొన్ని పరిచ్ఛేధాలను మనముక్షుణ్ణంగా పరిశీలించితే, మత ప్రసక్తిలేని ప్రభుత్వ వ్యవస్థను మన రాజ్యాంగములో ఎంత ఏటిమ్మంగా పొందుపరచబడినది, నిశదమగును.

పౌరులు ఏమతానికి చెందిన వారైనప్పటికి భేదము పాటించకుండా అన్ని మతాలవారిని సమానంగా పరిపాలించడం, విశ్వాసముకలది యిష్ట మైన మతాలను అవలంబించే స్వేచ్ఛ కల్పించడం, మతాన్ని ప్రోత్సహించుటకు ప్రభుత్వ ధనాన్ని, అధికారాన్ని వినియోగించకుండుట, ఎవరు నమ్మిన మతాన్ని వారు స్వేచ్ఛగా ప్రచారం చేసుకొని మమ్మట వంటివి, ఆయా మతాలతోపాటు క్రైస్తవ మతమునకు కూడా పరి పూర్ణ స్వేచ్ఛ రక్షణ, కల్పించుచున్నది, మన రాజ్యాంగంలోబట్టి హరిజనులను, క్రైస్తవ హరిజనులను సమానముగాజూచి మతమునకు కాక వేదనమునకే ప్రాధాన్యత నివ్వగలిగిన నాడు నిజముగా మన రాజ్యాంగమునకు మతాతీత రాజ్యాంగం అను నామము సార్థకము కాగలదు. అందువల్ల క్రైస్తవులకు రాజ్యాంగం యిచ్చిన రక్షణ నిలువగలదు. అప్పుడే మన రాజ్యాంగ నిర్మాతలైన వారి ఆదర్శము సిద్ధింపబడగలదు. యిదియే మన 25 సంవత్సరముల స్వాతంత్ర్య రజతోత్సవాల ఫలమగలదు.

డి. సాలమన్,
(కార్యదర్శి)
రాయలసీమ హరిజన క్రైస్తవ సాంఘిక సంక్షేమ సంఘం. (కడప).

రాష్ట్ర విభజన తప్పదు.

ఆర్యా,

ముల్కీ నిబంధనలు న్యాయసమ్మతమని సుప్రీం కోర్టు తీర్పు ఫలితంగా పరిస్థితులు చాలా మారిపోయినవి. యీతీర్పు వలన స్వరాష్ట్రంలోనే ఆంధ్రప్రజలకు విద్య, ఉద్యోగాలకు సుస్పష్టమైన స్థితి కల్గింది. జమీందారీలు, రాజభరణాలు రద్దు అయినా ఒక రాజాయిచ్చిన ఫర్మానా యింకా అమలు జరగాలనటం చాలా శోచనీయం. యీవిషయంలో హైకోర్టువారు భారతపౌరుడు భారతదేశంలో ఏప్రాంతంలో నైనా ఉద్యోగ నివాసాలు ఏర్పరచుకోవచ్చునని తీర్పు యిచ్చారు. యీ తీర్పుని మన్నించక మన ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళి ఆంధ్ర ప్రాంతానికి ఆగాధం ఏర్పరచింది. సమైక్య రాష్ట్రం అని బోధలు చేసే మన ప్రభుత్వం యీ ముల్కీ సమస్యను సుప్రీంకోర్టుకు తీసుకు వెళ్ళి యిప్పుడు ఆంధ్రప్రజలను తీవ్ర సంక్షోభం పెట్టింది. ఆంధ్రుల స్థితి మొదటినుంచి యిట్లాగే వున్నది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రం మద్రాసులో ఆంధ్రులు వారి నిధులతో ఆప్రాంతాన్ని అభివృద్ధిచేసి చివరకు ఆంధ్రరాష్ట్రంవచ్చాక మద్రాసును వదులుకొని నెత్తిన గుడ్డవేసుకుని వచ్చారు. అప్పుడు మన నాయకులు ఏమీ చేయలేక పోయిరి. యీనాడు స్థితి అట్లాగేవచ్చింది. రాజధాని అనేపేరుతో ఆంధ్రప్రాంతంవారు కోట్ల రూపాయలు వెచ్చించి ఆప్రాంతంలో అభివృద్ధి చేసారు. యీపాటి గూడా మద్రాసు వలే ఆంధ్రప్రజలకు క్లిష్టస్థితి కల్గింది. తెలంగాణా ప్రాంత వ్యక్తి అయిన ముఖ్యమంత్రి ముల్కీ నిబంధనలు అమలు చేస్తాము అని చెప్పారు. అట్టి స్థితిలో ఆంధ్రులు ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించాల్సిన ఖర్మ ఏం వచ్చింది. 1956 పెద్దమనుషుల ఒప్పందంలో ఆంధ్ర, తెలంగాణా ప్రజలలో విబేదాలు వచ్చిన విడిపోవచ్చునని పుస్తకికదా! అటువంటి స్థితిలో పనికిరాని యీచర్చలుఎందుకు? యిప్పటికే నారాష్ట్రం పరోక్షంగా విభజించారు. ప్రత్యేక ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్టు, ప్రత్యేక కార్యదర్శి, అని పున్నాయికదా. అటువంటి స్థితిలో యిది సమైక్యత ఎట్లా అవుతుంది. ఆంధ్రమంత్రులు 1974 వరకు ముల్కీ అడుగుతున్నారు. పెద్దమనుష్యుల ఒప్పందం ప్రకారంతెలంగాణా వ్యక్తియింకా పది సంవత్సరాలు ముఖ్యమంత్రిఅవుతారు. అప్పుడు 1974లో శాసన సభ్యులు, తెలంగాణా నాయకులు, మంత్రులు చివరి క్షణంలో యీ ముల్కీని పొడిగించమని ఆందోళన చేస్తారు. తెలంగాణ ముఖ్యమంత్రి దానిని పొడిగిస్తారు. కాబట్టి ఆంధ్రమంత్రుల సమైక్యత అనే మాట వినర్జించి వెంటనే రాజీనామా యిచ్చి ఆంధ్రరాష్ట్రంకై కృషి చేయాలి. కేవలం పదవికోసమువారి, ప్రాపులాడితే వారు వస్త్రాలు పాలు అవుతారు. ఆంధ్రమంత్రులు, శాసన సభ్యులు ఆంధ్ర రాష్ట్రంకై వెంటనే కృషి చేయాలి.

డి. తిరి శ్ర వెంకటసూర్యనారాయణశర్మ,
విజయవాడ.

మాఊరిసమస్య

తూములు కావాలి

(10 రూ. బహుమతి పొందిన లేఖ)

మా గ్రామం ప్రగడవరం చివర కామగాగు, బూరుగాగు అనేవి ఉన్నాయి. వానాకాలంలో ఇవి పొంగి రోడ్డుకి అడ్డంగా పవహించి నప్పుడు బస్సుల రాకపోకలు సుమారుతా ఆగిపోతాయి. ఈ వాగులకి తూములు వేయాలి.

అరుపతి జయగోపాల్, చింతలపూడితాలూకా
ప్రగడవరం, ప, గో. జి.

కేంద్రం బదిలీ

మాతా శిశురక్షణ కేంద్రాన్ని మా ఊరిలో 1952 లో నిర్మించారు. దీనిచుట్టూ చక్కటి ఆవరణ, దానిలో తోట నేతానందంగా ఉంటుంది. నేటి మునిసిపాలిటీ వారు తమ కార్యాలయాన్ని దానిలోనికి మార్చి మాతా శిశు కేంద్రాన్ని బదిలీ చేశారు. కొత్త చోటు బాగాలేదు.

వి. పి. విస్. శర్మ, మార్కాపురం,
శివాలయంవీధి, ప్రకాశం జిల్లా.

మదనపలి కొరత

మదనపల్లికి ఎన్నో బస్సులు వచ్చిపోతూ ఉంటాయి. మంచి వాతావరణంకల ఊరు. బస్సు స్టాండు మాత్రం లేదు.

యం. మంగపతిరావు, కమ్మకల్లు,
II—208, బండమ

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ

ప్రకటన

1965 సం.వు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షను 31 ది. 114, 115, 116, 117, 118, 119 క్రింది మరియు సదరు సెక్షను క్రింద జారీ చేయబడిన ది: 24—7—1967 తేదీ గల జి. ఒ. ఎమ్ ఎస్. నెం. 470 ఎమ్. ఎ. నెంబరు గల ప్రభుత్వ ఉత్తర్వులో చెప్పబడిన కమ్మటి రేట్లు ప్రకారము అడ్వర్ టైజ్ మెంటు పన్నును విధించు నిమిత్తము నిబంధనలు తోడి తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఏరియాలో యీ క్రింది షెడ్యూలులో నిర్దేశించిన రేట్లు ప్రకారం అడ్వర్ టైజ్ మెంటు పన్నును ది: 1—4—73 నుండి వసూలు చేయుటకు 25—9—72 తేదీ గల నెం. 425రు గల కౌన్సిలు తీర్మానములో యీ పురపాలక సంఘమువారు ఆమోదించినారు. ఇందుకు సంబంధించిన వారు ప్రకటనల జాబితాను 30 రోజులపాటు వారి ఆఫీసులో గాని, సంబంధిత గాని మున్సిపల్ ఆఫీసులకు చేరుతూనుక సమర్పించినచో పురపాలక సంఘమువారికి విచారణ జరుపుటకని యిందు మూలముగా సదరు చట్టములోని సెక్షను 81 ప్రకారము యీ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు-3

ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 114 సెక్షను అనుసరించి తాడేపల్లిగూడెం పురపాలక సంఘము సరిహద్దులోపల జి. ఒ. యం. యస్. నెం. 479, ఎం. వి. 24—7—67 లో సూచించిన షెడ్యూలు (3) ప్రకారము వార్షికపన్నులు ప్రకటించిన ప్రకటనలు మినహా మిగతా ప్రకటనలకు పన్నించు కమ్మ ఎడ్వర్ టైజ్ మెంటు రేట్లు.

క్రమసం	వివరము	సంవత్సరమునకు రేటు
1.	భూమిపై, భవనములపైన, గోడలు మీద, తట్టలుల మీద, కట్టడముల మీదగాని చేయు, విద్యుద్దీకరణములేని ప్రకటనలకు.	రూ.
ఎ	1—00 చ. మీ. స్థలము వరకు	6—00
బి	1—00చ.మీ. స్థలమునకుమించి 2—50చ.మీ.వరకు	9—00
సి	అదనముగా వున్న ప్రతి 2—50 చ.మీ. లేక అందలి భాగమునకు	9—00
2.	ఎడ్లచేతను, గుర్రములచేతను మరి ఏ యితర జంతువుల చేతను, మనుష్యులచేత లాగబడు వాహనముల పై గాని పైకిళ్ళ మీద లేక ట్రాము మీదగాని, విద్యుద్దీకరణము లేకుండా చేయు ప్రకటనలకు.	
ఎ	5—00 చ మీ పైశాల్యము వరకు	36—00
బి	అదనముగా యున్న ప్రతి 5—00 చ. మీ అంతకు తక్కువగాని విస్తీర్ణమునకు	36—00
3	వాహనముల మీదచేయు విద్యుద్దీకరణ ప్రకటనలకు—	
ఎ	5—00 చ మీ విస్తీర్ణము వరకు	60—00
బి	అదనముగా యున్న ప్రతి 5—00 చ మీ అంతకు తక్కువగాని పైశాల్యమునకు	60—00
4	మనిషి తలపై గాని లేక తోపుడు బండితో గాని చేయు విద్యుద్దీకరణము లేని ప్రకటనలకు	
ఎ	1—00 చ మీ పైశాల్యమునన్నా మించని ప్రతి ఒక్క బోర్డునకు	9—00
బి	1—00 చ మీ నుండి 2—5 చ మీ పైశాల్యము కలిగి యున్న బోర్డులకు	15—00
సి	అంతకు మించిన ప్రతి 1—00 చ. మీ.గాని అంతకు తక్కువగాని పైశాల్యముగల బోర్డులకు	6—00
5.	మనిషి తలపైగాని లేక తోపుడు బండితో విద్యుద్దీకరణముతో చేయు ప్రకటనలకు :—	
ఎ	1—00 చ మీ పైశాల్యము కన్నా, మించిన ప్రతిఒక్క బోర్డునకు	12—00
బి	1—00 చ మీ నుండి 2—5 చ మీ పైశాల్యముకలిగి యున్న బోర్డులకు	18—00
సి	అంతకు మించిన ప్రతి 1—00 చ మీ గాని అంతకు తక్కువగాని పైశాల్యముగల బోర్డులకు	12—00
6.	భూమి మీదగాని, భవనముల మీదగాని గోడల మీద గాని చట్టముల మీదగాని, స్తంభములు మీద విద్యుద్దీకరణము తోటి చేయబడిన ప్రకటనలకు	
ఎ	0—20 చ మీ పైశాల్యము వరకు	6—00
బి	0—20 చ మీ నుండి 0—50 చ.మీ. పైశాల్యమువరకు	15—00
సి	0—50 చ మీ నుండి 2—50 చ మీ పైశాల్యము వరకు	18—00
డి	అదనపు ప్రతి 2—50 చ మీ పైశాల్యమునకు గానిఅందలి భాగమునకు గాని	18—00
7	బహిరంగ ప్రదేశములలో బాంతకు, స్క్రీనులనగాని,తడి తరమైన వాటివలన గాని చేయు ప్రకటనలు —	
ఎ	0—50 చ మీ పైశాల్యము వరకు	36—00
బి	0—50 చ మీ నుండి 2—50 చ మీ వరకు	36—00
సి	ప్రతి అదనపు 2—50 చ మీ పైశాల్యమునకుగాని దానిలోని భాగమునకు గాని	36—00
7 ఎ	1 రంగు లేక సాదా స్క్రీనులు, స్క్రీను 1 కి	27—00
	2 షార్ట్ బులుండు కటముతో లో 150 మీ వరకు	75—00
	—డిట్టో— 150మీ. నుండి 300మీ వరకు	150—00
	—డిట్టో— 300మీ పైబడి ప్రతి150 మీ	125—00
8	విద్యుద్దీకరణ లేకుండా విద్యుతు అద్దుగా ప్రకాశ దీయు ప్రకటనలకు —	
ఎ	1—00 చ మీ పైశాల్యము వరకు.	6—00
బి	1—00 చ మీ నుండి2—5 చ మీ వరకు	9—00
సి	అదనముగా ప్రతి 2—5 చ మీకు గాని అందులోని భాగమునకు గాని	9—00
గమనిక	8వ పేరాలో చూపించిన వార్షిక స్థలాక్రమణ చార్జీ కంటే అదనముగా మున్సిపల్ కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు విధించు రేట్లు ప్రకారము వసూలు చేయబడును.	
9	విద్యుద్దీకరణ లేకుండా బాలీగా అమర్చబడియున్న ప్రకటనల బోర్డుపై అద్దెకు యివ్వబడును అని చిరునామా తెలుపబడియున్న బోర్డులపై	
ఎ	1—00 చ మీ పైశాల్యము వరకు	3—00
బి	1—00 చ మీ నుండి 2—5 చ మీ వరకు	5—00
సి	అదనపు ప్రతి 2—5 చ మీ కుగాని అంతకు లోపుగాని	5—00
10	ప్రతి చేలము విక్రయానికి సహేతుకమైన పైజులో ప్రకటన గల రెండు బోర్డులను చేలము చేయు ఆవరణలో కాకుండా స్థానికముగా ప్రధానమైన స్థలములో ఒక బోర్డునకు, రెండవదానిని, ఒక మున్సిపల్ కాంతరు స్థంభానికి అమర్చడానికి ఆక్షతర్లకు పర్మిషన్‌కు, మున్సిపల్ కాంతరు స్థంభముపై బోర్డులను ప్రదర్శించడానికిఅద్దెతో కలిపి. ...	72—00
11.	అచ్చు పత్రముల ద్వారా ప్రకటనలు చేయుటకు	
ఎ	60.96 91.44 చ.సెం.మీ మొదటి 100కి	30—00
	తరువాత ప్రతి నూటికి	15—00
	తరువాత ప్రతి నూటికి ..	12—00
బి	పెద్ద సైజు ప్రచారములకు రేట్లకు అనుకూలముగా(ప్రపోర్షనేటుగా) పెంచు చేసి వార్జి చేయబడును.	

(సం.) సి యస్ రామలింగరెడ్డి,
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు.

సినిమా

రామకృష్ణా, యిద్దరమ్మాయిలు!

లక్ష్మీ ఆర్ట్సువారి 'పంజరంలో పసిపాప' చిత్రం శరవేగంతో తయారవుతూ వుంది. ఈ చిత్రానికి గిడుతూరి సూర్యం కథ, పినిమా అనుకరణ, దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. 'రాజా—మనసున్నవాడు' దర్శకుడు జానకి రామయణరావు యీ చిత్రానికి మాటలు వ్రాశారు. ఈ చిత్రంలో రామకృష్ణ ద్విపాత్రాభినయం గావిస్తున్నారు. ఇద్దరమ్మాయిలు రాజశ్రీ, శోభనాచల్లా కనిపిస్తున్నారు. రాజశ్రీది ఒక వెర్రిబాటి పేద. చెట్టుకు బట్టి, యీకథ ఒక పసిపాప జీవితానికి సంబంధించినదన్న విషయం పాటకులకు అర్థమయే ఉంటుంది. ఈ చిత్రం అతిత్వరలో కళాణి పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

ఊర్వశి ఉచ:

నవంబరు 10 వ ఊర్వశి శాకలను అనిడ యింటు కలిశాను. అమెకు కాస్త సుస్తీ చేసినట్టు తెలసి, పరామర్శించడానికి వెళ్ళాను. అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజస్ వారి 'మనకోడలు' చిత్రంలో తాతపాత్రధారి ప్రసాద్ చిత్రీకరించారు. ఈ సన్నివేశంలో నాగేశ్వరి, పద్మనారాయణ నటించారు. ఈ చిత్రం తెలుగు చిత్రరంగంలో పరిశోధిత నిర్మాణాలు కృషిచేయగలవన్న అభిప్రాయం ప్రేక్షకులలో బాగా పరిణమించి కూడా వుంది.

'మల్లమ్మ కథ'లో రాజనాల!

ఆర్. ఎస్. మూవీస్ నిర్మిస్తున్న 'మల్లమ్మ కథ' చిత్రం దాదాపు పూర్తి కావస్తోంది. మహాబలశాలి విజయదేవ యెర్రమరెడ్డి యీ భక్తిరస ప్రధానమైన చిత్రంలో ముఖ్యమైన పాత్రధారిస్తున్నారు. ఆమె భక్తురాలు కృష్ణ కటేపం, మరో జంటగా రామకృష్ణ, విజయలలిత నటిస్తారు. గుమ్మడి ఒక ఎక్కువమైన పాత్ర. ఈ చిత్రంలోని ఒక ప్రధాన పాత్రకు సోనిలను దానికి రాజనాలను ఖరీ చేశారు. బి. వెంకటరామయ్య నిర్మిస్తున్న యీ చిత్రానికి అక్కినేని సంగీతం సమకూరుస్తున్నారు.

మూడు చిత్రాల్లో కృష్ణ—జమున

'మనకోడలు' చిత్రంలో జమునతోనూ

'జీవితం'లో శోభనబాబు, శారద.

శారద చిత్రంలో నటిస్తున్న పాత్రను గూర్చి ఆమె ఎంతో గొప్పగా చెప్పింది. ఇంతవరకు తనకు అలాటి పాత్ర దొరకలేదని చెప్పి, ఆ పాత్ర పోషణలో దర్శకుడు కె. విశ్వనాథ్‌గారు యిచ్చే సూచనలకి తన ప్రతిభనంతా వెల్లడించింది. నిర్మాతలు కూడా ఖర్చుకు వెనకాడకుండా, కథను జాగ్రత్తగా యింగా రూపొందించడానికి, దర్శకునికి తోడ్పడుతున్నారని, శారద వారిని అభినందించింది. ఆర్థికంగా తన పాత్ర ఎంతో మంచి పేరును తెచ్చిపెట్టగలదన్న ఆశ భావాన్ని శారద వ్యక్తపరిచింది.

బంగారు బుల్లోడు కృష్ణ

నేను పాత్రను పోషించిన దృశ్యాన్ని నవంబరు 8వ దర్శకుడు వి. బి. రాజేంద్ర

'బంగారు బుల్లోడు' నాయకీ నాయకులు.

చిత్ర సమీక్ష:

'షోర్'

ప్రేమనాథ్ ఫిల్మ్స్ పేరుతో— అదినరే ఈ ప్రపంచమే 'గోల' ఈ గోలలో ఎవరి జీవితం వాళ్ళ "గోల" "ఉపకార్" కాదు 'పూరన్' కాదు 'పబ్లిక్' కాదు మనోజ తాజాగా తీసిన చిత్రం 'షోర్' అంటే గోలలో కాలక్షేపం కోసం చాలా గరమ్ మసాలా వుంది. ప్రారంభం మాత్రం మంచి పునాది మీద వేస్తుంది.

జయబాధురీకి సరిగ్గా కుట్టించిన చొక్కా లాగ అతికిన పాత్ర యిచ్చిన మనోజ, బాల నటుడైన సత్యజిత్ చేత గొప్ప 'పని' చేయించాడు.

రచయిత, దర్శకుడు, నిర్మాత ఎడిటర్ అన్నీ తనే అయి తీసిన యీ చిత్రంలో మనోజ తన మాటల రచన ద్వారా తతిమ్మా భాగాన్ని మంచి అర్థంలో "తినేశాడు" చిన్న చిన్న డైలాగులు రాశాడు. బాగా రాశాడు. సినిమా బాగా తీశాడు.

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ గొప్పప్రయత్నం వున్న పాటలకు భావగర్భితమైన బాణీలు సమకూర్చి చిత్ర విజయానికి దోహదం చారు. "పానీరే పానీ, తేరా రంగ్ రూప్ క్యాహై" అంటే దేన్లో కలిపితే దాని రంగే నాది అంటూయిట పిల్లు — యీ పాట చిత్రీకరణలో మంచి సెక్సు అప్పీలు పాలలో పిల్ల బాగ కలిపాడు మనోజ కలంతో రాయడం లాగే నేర మీద కెమెరాతో కథ చెప్పాలి. అనుకుంటాడు మనోజ — అందుకనే అతని చిత్రీకరణ మరోక రకంగా వుంటుంది. కెమెరా 'కలం' లాగా అన్నిప్రాంతాలకు ఆవగా పాత్రల మనసులోకి తొంగి చూడటం జస్టం. కాని ఆ ప్రయత్నం తన కిష్టం. అంటాడు యీ చిత్రంలో మనోజకుమార్. ఒక కార్మికుని కుమారుడికి రైలు ప్రమాదంలో నోరు పడిపోతుంది. అతని భార్య దుర్మరణం పాలైంది. దీంతో ప్రపంచపు గోల అంతా అతనికి చేదై పోతుంది. కాని చివర తీరా కొడుక్కి ఆపరేషన్‌లో నోరు విడి "హన్నా" అనేసరికి విధి వక్రించి అతని చెవులు చివపడకుండా పోతాయి! ఈ సంఘటనల మధ్య ఎన్నో ఉపకథలు స్టైలిష్ కథలు, ఫ్యాక్టరీ కథ, ఒక దుర్మార్గుడు బాలుని పాముతో చంపబూనుట మొదలైన కథలున్నాయి. ఈ సినిమాలో మనోజ నాలుగు రాళ్ళు ఆర్జించి మళ్లీ మరో కథా చిత్రాన్ని తీస్తాడని ఆశించుదాం! దీంతో ప్రేమనాథ్ 'ఫాలంట్'కు మంచిరోజులు వచ్చాయి! హీరో, హీరోయిన్‌ల్ కలిసిపోయి మెలికలై పోటం గట్రా లేవు. కాని ఉత్తమాభిరుచి గల వాళ్ళు ఛేదివాళ్ళు కూడా యీ చిత్రాన్ని తప్పకుండా చూడాలి. ఆ పాటలు మాటలు మనోజ చిత్రీకరణలో వినీ తీరాలి. బహుముఖ ప్రజ్ఞగల యీ యువకుడు (రాజబాగ) మేధావి "పేరిట" ఒక సి మాతీయటానికి మరో 15 సం.లు పెట్టుముంది, కనుక ఈతరోగా మంచి చిత్రాలు తీస్తాడనే ధైర్యం వుంది. వెంకటరమణా రిలీజ్.

— వీరాజీ

వనదేవతకు పసిబిడ్డ బలి

కిరోందుల్‌పుర్(ఒరిస్సా), నవంబర్ 13: తమ గ్రామంలో దుర్భర దైన్య పరిస్థితులను దాటి గట్టెక్కడానికిని, ఇక్కడకు సుమారు 32 కిలోమీటర్లలోని బాదుమసానవ అనే గిరిజన గ్రామం ప్రజలు ఇటీవల ఒక మూడు సంవత్సరాల పసిబిడ్డను, ఒక వన దేవతకు బలి ఇచ్చిన దారుణ సంఘటన తెలియవచ్చింది.

ఆ తరువాత గ్రామస్తులు ఈ బలి ఇచ్చిన విషయం బయటపెట్టారనే అనుమానంపై ఒక స్త్రీని, ఒక బాలికను చంపివేశారని పోలీసులు తెలియజేశారు.

గౌతు లచ్చన్న సూచన

ఆంధ్ర ప్రాంతంలో జనవాక్య సేకరణ

(స్వకీయ విశేషం)

తిరాల, నవంబరు 13: ప్రస్తుత ముల్కీ సర్టిఫికెట్టులకి శాశ్వత సుముమంత్రి, ప్రధాన మంత్రులకేనని స్వతంత్ర పార్టీ వాయకుడు శ్రీ గౌతులచ్చన్న ఆరోపిస్తూ, సమగ్ర రాష్ట్రమూ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమూ అనే విషయమై ఆంధ్రప్రాంతంలో జన వాక్యం జరుపాలని సూచించారు.

శ్రీ లచ్చన్న మొన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, ముల్కీ తీర్పుకు నిర్ణయం లేకుండా ఆదనపు ప్రభుత్వ పనులలో క్షుమ్మక్కయి ముల్కీ సమస్యను శ్రీ పి. వి. నరసింహారావు సుప్రీం కోర్టుకు తీసుకువెళ్ళారని కూడా ఆరోపించారు. పార్లమెంటు తప్ప ప్రధాని గాని, ముఖ్య మంత్రిగాని సుప్రీంకోర్టు తీర్పును మార్చు లేరనీ, అందువల్ల నిర్ణయం బాధ్యతను వారిలో ఎవరికీ వదలినా, అది ఆంధ్రులకు ఆత్మహత్యా దుర్కమేనని హెచ్చరించారు.

ప్రధానమంత్రి ముల్కీ నిబంధనలకు మద్దతు ఇస్తున్నారేమో అని తాము భావిస్తున్నామన్నారు. ముల్కీ సమస్యపై ఆంధ్రుల ముఖ్యంగా విద్యార్థుల, ఉద్యోగుల, న్యాయవాదుల వైఖరిని శ్రీ లచ్చన్న ప్రశంసిస్తూ ఈ నెల 18, 19లలో గుంటూరులో జరిగే ఆంధ్ర మహాసభ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోగలదన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి, సమగ్ర రాష్ట్రం అంటే ఆంధ్రులు విసిగిపోలుసట్టు బుజువు అవుతున్నదన్నారు. ఆవిశ్వాసంతోను, అద్వైత మత్యంతోను కలిసి వుండడం కన్నా, గౌరవ ప్రదంగా విడిపోవడం మేలన్నారు.

16 నేల బ్రిటిష్ పటాలాలకు భయపడని ఆంధ్రులు ఈనాడు ఆంధ్రలోపెట్టిన 16 శాంత్రి రిజర్వు పటాలాలకు భయపడరన్నారు. ముల్కీ క్షుతిరేకాందోళన ఎంతో తీవ్రమైందనీ, ఆంధ్రులందరూ ఈ విషయంలో ఒకే అభిప్రాయంతో ఉన్నారనీ ఎలాంటి బంధాలులేని సమగ్ర రాష్ట్రం గాని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని గాని ఏర్పాటు చేయాలని ఆంధ్రులు కోరుకున్నారనీఅన్నారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. కె. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పి. కోటేశ్వరరావు, శ్రీ వి. వెంకటేశ్వర్లు, విద్యార్థి నాయకుడు సెక్‌అబ్దుల్‌పాషామాట్లాడారు.

కృష్ణాజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య

గుడివాడ : మూల విధానాలకై పట్టుపి పోరాటం ప్రక్కకు నెట్టబడి ముల్కీ సమస్యలు ఆందోళనకారణగా తయారయి ప్రాంతీయ విధానాలను రెచ్చగొట్టడానికి బడిదారీవర్గాలు ప్రయత్నిస్తున్నాయి ఉపాధ్యాయులు మిక్కిలి జాగ్రత్త అని నిన్న గుడివాడలో జరిగిన కృష్ణా మికోపాధ్యాయ సమాఖ్య సమావేశం ప్రధానకార్యదర్శి శ్రీ వి.విజయరావు

జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ లింగం సభకు అధ్యక్షత వహించగా, ముందుగా చట్టం పుట్టి నిబంధనలు ఏర్పడాలని, ఆంధ్రులు ఎందుకు విరుద్ధంగా ముందు నలు పుట్టి చట్టం ఏర్పడకపోవులకు సిగ్గుచేటు అని శ్రీ రాజు

ప్రధాన కార్యదర్శి శ్రీ రావు తొలుత సంతాప తీర్మానం పెట్టగా సభికులు మౌనం పాటించారు. సీల్డర్ స్థాయివరకు గల అన్ని ఆయా ప్రాంతాల వారిని నిర్హైదరాబాద్ నగరంలోని డైరెక్టరేట్‌లో 2:1 నిష్పత్తి తెలంగాణా వారికి ఉద్యోగాలు అధానిలోని ఆంధ్ర ఉద్యోగుల బదిలీ సౌకర్యాలను ప్రభుత్వం కల్పిం

గాణాలో తహసీల్దారు స్థాయిలోపుగా గల ఆంధ్ర ఉద్యోగులను ఆంధ్రప్రాంతానికి బదిలీ చేయవలసి వస్తే ఆ ఉద్యోగాలను అదనపు ఉద్యోగాలుగా పరిగణించాలేకపోవ వాటిని పర్మనెంటు చేయరాదని, ఇక ఎంతమాత్రం జాప్యం చేయకుండా ఆంధ్ర పనైక్యతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలనీ ఏకగ్రీవంగా తీర్మానించారు.

వైద్యశాఖ ఉద్యోగుల సంఘం తీర్మానం

హైదరాబాద్ : రాష్ట్ర సమగ్రతను కాపాడుట, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు ఆమోదయోగ్యమైన విధంగా ముల్కీ నిబంధనలు పరిష్కరించ చూపవలసిందని ప్రధానికి విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ వైద్య,ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘ కార్యవర్గం మొన్న తీర్మానించింది. సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ మహిద్దీన్ ఖాన్ అధ్యక్షత వహించారు.

...దవలసిందని ఎ...

ముఖ్య...

రాష్ట్రమంతటా ఒకే న్యాయం: లేదా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం

వెంట్రప్రగడ సభ విజ్ఞప్తి

గుడివాడ, నవంబరు 13 : ఆంధ్రులకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించి, ఒక రాష్ట్రంలో ఒకే న్యాయం చెల్లుబడి అయ్యేట్లు చూడాలనీ, అట్లా కానప్పుడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఇవ్వాలనీ నిన్న వెంట్రప్రగడలో జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీయుతులు టి. వెంకటేశ్వరరావు, ఎల్. లక్ష్మీప్రసాద్, పి. సుందరరావు ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ సి. సుబ్బారావు అధ్యక్షత

శ్రీ వి.

ముల్కీ నిబంధనల రద్దు కోరడం సమంజసం కాదు

—డాక్టర్ చెన్నారెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13 : ఎవరు ఉద్యోగాలు వారివి, వారి ప్రాంతాల్లో అని పూర్వం అనుకున్నప్పుడు, ముల్కీ నిబంధనలు తెలంగాణా వారు అడులు చేయుమంటున్నప్పుడు వాటిని రద్దు చేయమని ఆంధ్ర నాయకులు అనడం సమంజసం కాదని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నిన్న సీతయంత్రం రెడ్డి వసతి గృహ స్వర్ణోత్సవ ముగింపు సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

తెలంగాణా ప్రజలు రాష్ట్రాన్ని విభజించమని ఇప్పుడు అడగడం లేదని, ప్రధానమంత్రి తమకు ఇచ్చిన హామీలు అమలు చేయుమనే కోరుతున్నారనీ, సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే ముల్కీ నిబంధనలు అమలు చేయుమంటున్నారని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఇలా చెప్పారు :

"ముల్కీ నిబంధనలు సశాస్త్రీయం కాదని న్యాయస్థానానికి కొందరు వెళ్ళారు. న్యాయమూర్తులు ఒకసారి వెళ్లనవి, ఒకసారి వెళ్లతాయని, ఇంకోసారి మళ్ళీవెళ్లనవి చెప్పగా, చెప్పగా తుదకు అత్యున్నత న్యాయస్థానం అవి సత్యమేనని ప్రకటించింది. అది కూడా రాష్ట్రప్రభుత్వం హైకోర్టు తీర్పుపై అప్పీలుకు వెళ్ళినప్పుడు వాటిని అమలు చేయ దానికి ఎందుకు వెనుదీయాలో తెలియదు. ఆంధ్రమంత్రులకు ఆక్షేపణ వున్నట్లయితే అప్పీలుకువెళ్లేముందు మాట్లాడి వుండవలసింది. ఒకసారి తీర్పు వచ్చాక, దాన్ని అమలు చేయాలి. ఆంధ్రప్రదేశ్ విరుద్ధంగా తమకు అన్యాయాలు జరిగాయని తెలంగాణా వారు ఆందోళన చేయగా అందరూ దాన్ని గుర్తించారు. పూర్వ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కూడా తెలంగాణాకు అన్యాయాలు జరిగాయని బహిరంగంగానే ఒప్పుకున్నారు. లోపాలు సవరిస్తామని ఎన్నికల ముందు ప్రధాని అభయమిచ్చినందువల్ల ఆమెకు తమ సహకారం ఇవ్వడానికి తెలంగాణా ప్రజలు సమ్మతించారు. ఇక ఇప్పుడు విభజన అనే మాట వారు మాట్లాడడం లేదు. వారు కోరడం లేదు.

ఆంధ్రప్రాంతానికి ప్రాంతీయ సంఘం వుండడానికి తెలంగాణా ప్రజలు అడ్డు చెప్పరు. అలాంటప్పుడు మీకు వున్న ప్రాంతీయ సంఘాన్ని ఎత్తివేసుకోండని ఎందుకు అనాలి? రాజధాని నగరంలో నివసిస్తున్న ఆంధ్రుల పిల్లలకు విద్యా సౌకర్యాలు గూర్చి తగు సౌకర్యాలు కలిగే ఏర్పాటు చేయడానికి ఎవరికీ అభ్యంతరం వుండనక్కరలేదు. పరస్పర అవగాహనతో ఇచ్చిపుచ్చుకునే దోరణిలో సర్దుబాట్లు చేసుకోవచ్చు. హైదరాబాద్ తెలంగాణా ప్రాంతంలో వుంది గనుక ఇక్కడ తెలంగాణా వారికి ఉపాధి దొరకాలి. రాజబహదూర్ వెంకటరామిరెడ్డి విద్యార్థులకు ఏర్పరచిన ఈ వసతి గృహంవల్ల ఆయన దూరదృష్టి, సమగ్రత, దక్షతవల్ల అనేక మంది యువకులు తెలంగాణాలో విద్యావంతులై ఉన్న ఆ పదవుల్లో వుండి సదా ఆయన పేరు స్మరిస్తూ ఉండడం ప్రశంసనీయం."

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావుఎక్బోటే ఏజైన ఏళ్ళ క్రితం గ్రామాలనుంచి వచ్చే పిల్లలకు దూరదృష్టితో ఒక వసతిగృహాన్ని క్రమశిక్షణతో విద్యాబుద్ధులు వారికి చేసిన సేవకు వారికి ధన్యవాదాలు. విద్యార్థులు క్రమశిక్షణ గృహాల్లో వుండి విద్యాభ్యాసం చేపట్టాలని లగ్గం చేయాలని కోరారు.

ఉత్సవ సంఘాధ్యక్షుడు న్యాయకొండా మాధవరెడ్డిగారు సభ్యులకు స్వాగతించారు.డాక్టర్ బి. వెంకటరెడ్డి, రెడ్డి శతవార్షిక ఉత్సవ నివేదికను, గృహస్వర్ణోత్సవ వివేదికను సభకు సమర్పించారు. సాంస్కృతికోత్సవం జరిగింది.

పిల్లలకి
మీ ఉత్తమ
సంరక్షణలో
పెరిగి పెద్దవారయ్యే
అధికారం వుంది

తుదుల నియంత్రణ పద్ధతులని శ్రద్ధగా పాటించి, పిల్లల మధ్య ఎడం ఉన్నప్పుడు పిల్లలకి మీరు ఉత్తమ సంరక్షణ కల్పించగలుగుతారు. ఒక బిడ్డ నాలుగు, అయిదు, లేదా అతు సంవత్సరాల బాలుడుగా, లేదా బాలికగా పెరిగేదాకా శ్రద్ధచూపి, మరో బిడ్డ గురించి ఆ తరువాత ఆలోచిస్తే ఆనంద దాయకంగా వుండదా ?

అప్పుడు మీ పిల్లలు దృఢంగా, అందంగా పెరిగి పెద్దవారయి, పెద్ద పెద్ద తనులు చేస్తూ, సమాజానికి సహాయం పడుతూ వుంటే, బహుశా అది మరింత సంతోషాన్ని ఇస్తుంది. జీవిత సాఫల్యత అనుభూతి మీకు లభిస్తుంది.

కుటుంబ సంక్షేమ పథక వైద్యకేంద్రాలు.

davp 72/374

నిర్ణయం ఆంధ్రులకు భిన్నంగా ఉంటే తీవ్రస్థాయి ఉద్యమం తప్పదు

గుంటూరు, నవంబరు 13: దవుర్జన్యాలకు, విధ్వంసక చర్యలకు తావీయని రీతిలో ఆందోళన సాగించాలని ప్రత్యేకాంధ్ర మహాసభల కోశాధికారి, పార్లమెంటు సభ్యుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ఒక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు.

"విపరీతులూ లేని సమైక్య ఆంధ్రప్రదేశ్ లేదా స్నేహపూర్వకంగా సత్వర ప్రత్యేక రాష్ట్రం" అనే ఏకైక లక్ష్యం [illegible] ఉద్యమ[illegible] జరిపినా సరే మనందవుర్జన్య విధ్వంసక చర్యలు మాత్రం జరుపరాదని— మనం శాంతియుత విధానాల ద్వారా మాత్రమే మన దీక్షను, పట్టుదలను ప్రకటించి, మన లక్ష్యాన్ని సాధించాలని ఉద్యమ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

"ఈ నెల 18, 19 తేదీలలో గుంటూరులో జరిగే ప్రత్యేక ఆంధ్ర మహాసభలకు వివిధ ప్రాంతాలనుంచి వందలు, వేలు సంఖ్యలలో ప్రతినిధులు కదలివచ్చి ఆంధ్రుల రుసాభిమానాలని ప్రకటించాలని విజ్ఞప్తి [illegible]న్నాను".

సినిమా ప్రకటనలు
తప్పక చూడండి!

శ్రీమహేశ్వరీ మూవీస్
మాయింటి వెలుగు
విజయం

ఊరూరా తిరిగి ఊరేగింపులు

తణుకు, నవంబరు 13: ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా తణుకు పట్టణంలో న్యాయవాదులు 10వ తేదీన కోర్టులకు హాజరుకాలేదు.

పీడరు గుమస్తాల సంఘ అధ్యక్షులు శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమై ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని తీర్మానించి కోర్టులకు హాజరు కాలేదు.

విద్యార్థులు పాఠశాలలకు హాజరు కావడం లేదు. సమ్మె చేస్తున్నారు. లారీలలో, బస్సులలో విద్యార్థులు ఊరూరా తిరిగి సభలు చేసి ముల్కీ నిబంధనలు రద్దు పరచాలని తీర్మానాలు చేసి ఆందోళన చేస్తున్నారు. ఆందోళన ప్రశాంతంగా సాగుతున్నది. విద్యార్థులు అంచెలవారీ నిరాహారదీక్షలు సాగిస్తున్నారు.

(స్వ వి.)



అన్నా డి. ఎం. కె. శుక్రవారంనాడు మద్రాసులో జరిపిన ఊరేగింపు దృశ్యం.

గద్వాలలో నిరసన దినం

గద్వాల, నవంబరు 13: ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు రుచిన తీర్పును అమలు జరుపడం లో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా గద్వాలలోని ప్రభుత్వోద్యోగులు నిరసన దినం జరిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ఊరేగింపు జరిపారు.

ప్రభుత్వం ఎట్టి షరతులు లేకుండా మార్పులు చేయకుండా సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలుపరచవలసిందిగా కోరుతూ బహిరంగ వేదికలో తీర్మానించారు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!
ఇప్పుడు
ఒక కొత్త
ప్యాక్‌లో
HADENSA

తెలంగాణాలో వినతి పత్రం

[illegible]తుగా ముల్కీ అమలు: [illegible] మంత్రుల రాజీనామా

[illegible]డ, నవంబరు 13: ముల్కీ [illegible]తు.చ. తప్పకుండా అమలు జరపా[illegible]మలులో ఎట్టి జాప్యం తగదని [illegible] పాంతంలో ఆందోళన ప్రారంభి[illegible]కులకు, మంత్రులకు వినతి [illegible]స్తున్న వార్తలు చేరుతున్నాయి. [illegible]బంధనలు సత్వరం అమలు కావిం[illegible]గా వాటి అమలుకై రాష్ట్ర [illegible] సత్వర చర్యలు తీసుకోవాలని [illegible]వ తేదీనుండి నల్గొండ జిల్లా [illegible]తపాటశాల విద్యార్థులు నిరవధిక [illegible]భించారు పదవతేదీన హర్తాల్‌లో [illegible]

మంత్రులు రాజీనామా చేయాలన్నారు. నవంబరు 25 లోగా నిర్ణయం రాకపోతే నిరవధిక సమ్మె సాగిస్తామన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుకు తాము వ్యతిరేకం కాదని, తెలంగాణా ప్రజలకు ఎలాంటి అన్యాయం జరుగదని మంత్రి వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది. సమైక్య పరిధిలో ముల్కీ నిబంధనల ఆలోచించినపుడు ఉమ్మడి బడ్జెట్‌లో నడుస్తున్న తెలంగాణా ప్రభుత్వ కార్యాలయాలలో ఆంధ్ర—తెలంగాణాల నిష్పత్తి 2:1 లేక 3:2 ఉండేలా చేయాలని సూచించడం జరిగిందని మంత్రి శ్రీ నరసారెడ్డి చెప్పినట్టు కూడా తెలుస్తున్నది.

ముల్కీ వ్యతిరేక ఉద్యమం

ఆంధ్రలో నిరవధిక సమ్మెలు: ఊరేగింపులు

విజయవాడ, నవంబరు 13: ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రాంతంలో ఆందోళన సాగుతున్నది. విద్యార్థులు తరగతులకు హాజరు కావడం లేదు. ఊరేగింపులు జరుపుతూ నినాదాలు చేస్తున్నారు. పట్టణాలలోను గ్రామసీమలలోను కూడా బంద్‌లు జరుపుతున్న వార్తలు చేరుతున్నాయి.

ఒంగోలు బంద్

నవంబరు 10వ తేదీన ముల్కీ నిబంధనల పట్ల నిరసనగా ఒంగోలు పట్టణంలో బంద్ జరిగింది.

వాటి సాయంత్రం పట్టణ వీధుల వెంట పెద్ద ఊరేగింపు సాగింది. ముల్కీ నిబంధనలకు వ్యతిరేక నినాదాలు చేశారు.

ఒంగోలు జిల్లా ఎస్. టి. బి. సి. ల సంఘం అధ్యక్షుడు శ్రీ బంకా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కరవది వెంకటేశ్వర్లు, డి. వి. రమణారెడ్డి (పరిషత్ అధ్యక్షులు), టి. ఎల్. ఎన్. స్వామి (మునిసిపల్ మాజీ చైర్మన్), ఎ. రామస్వామి (విద్యార్థి ఫెడరేషన్), ఆర్. రామచంద్రరావు (జనసంఘ్) బి. వెంకటేశ్వర్లు (ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్) శ్రీరాములు (కమ్యూనిస్టు) పి. కోటయ్య (కమ్యూనిస్టు) జనాబ్ ఖాశింసాహెబ్ (డి.సి.సి. అధ్యక్షులు) పి. శ్రీధరరావు (కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం) పి. జయరావు (ఎస్. జి.ఒ.ల సంఘం కార్యదర్శి) బి. సోమేశ్వరరావు (జి. ఒ. ల కార్యదర్శి) వి. నాగేశ్వరరావు (విద్యార్థి సంఘం) లు ప్రసంగించారు. శ్రీ డి. వి. రామమూర్తి వందనసమర్పణ చేశారు.

కనిటిలో సమ్మె

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం తాలూకా కనిటి గ్రామ పాఠశాల విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులకు హాజరు కావడం లేదు. ఊరేగింపులు జరుపుతున్నారు. ముల్కీ సమస్య తేలేవరకు సమ్మె సాగించదలచారు.

విద్యార్థుల కరపత్రాలు

శ్రీకాకుళం జిల్లా మక్కువ పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆంధ్రప్రాంతీయుల హక్కుల రక్షణకోసం సమ్మె చేస్తున్నారు. తాము ఎందుకు సమ్మె చేస్తున్నదీ వివరిస్తూ కరపత్రాలు పంచిపెడ్తున్నారు.

దిష్టిబొమ్మ దహనం

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా జి.ఆర్. పురం విద్యార్థులు గత నెల 27వ తేదీ నుండి పాఠశాలలకు హాజరుకావడంలేదు. ఊరేగింపులు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను దహనం చేశారు.

ముల్కీ నిబంధనలు వెంటనే అమలుచేయాలి

ఎట్టి జాప్యం లేకుండా ముల్కీ నిబంధనల వెంటనే అమలుపరచాలని ఎల్లారెడ్డి తాలూకా యువజన కాంగ్రెసు నాయకులు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పోశెట్టి ప్రధానికి, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

పడమర విప్పర్రు

పడమరవిప్పర్రు గ్రామంలోని విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నిరవధిక సమ్మె సాగిస్తున్నారు.

పెంటపాడు, కస్పాపెంటపాడు, విప్పర్రు గ్రామాలలో బ్రహ్మాండమైన వూరేగింపు జరిపారు. ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను దహనం చేశారు.

ప్రాతకోట

కర్నూలుజిల్లా నందికొట్కూరు తాలూకా ప్రాతకోట విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారు.

విద్యార్థులు వూరేగింపు జరిపి ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను దహనం చేశారు.

రైళ్ళు నిలిపివేత

ముల్కీ నిబంధనలను వ్యతిరేకిస్తూ తునిలో జానియర్ కళాశాల విద్యార్థులు 11వ తేదీన మద్రాసు— హావురా మెయిలును 75 నిముషాలు, పూరి—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను 1 గం. 45 నిముషాలు నిల్చుదల చేశారు. కరపత్రములు అంటించి నినాదాలు వ్రాసి బండ్లను ప్రశాంతంగా వదిలారు.

కాజులూరు

కాకినాడ తాలూకా కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా అక్టోబరు 25 నుండి సమ్మె చేస్తున్నారు.

కర్నూలు

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా కర్నూలులోని ప్రభుత్వ ప్రెస్ కార్మిక సంఘంవారు 'లంచ్' సమయంలో ముల్కీ వ్యతిరేక నినాదాలు చేస్తున్నారు.

కర్నూలు విద్యార్థి కార్యచరణ సంఘం వారు శ్రీ నూర్కాండేయశర్మ అధ్యక్షతన సమావేశం జరిపి ముల్కీ నిబంధనల రద్దు సంధానలసిదిగాను, సర్వీసులకు రక్షణ కల్పించవలసిందిగాను, ముల్కీ నిబంధనల రద్దు రానివ్వకపోతే ఆంధ్ర రాష్ట్రాన్ని విడదీయాలని కోరారు.

ముల్కీ నిబంధనలపై ఆంధ్ర మంత్రులు తీసుకున్న వైఖరి సంతృప్తికరంగా లేదని శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ పార్థసారథులు సంజయ్య, శ్రీ ఎస్. పాపుశిరావులు ఒకసంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణా వారు ప్రస్తుతం అనుభవిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు రద్దు చేయాలని లేదా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని వారు కోరారు. ముల్కీ సమస్యను ముఖ్యమంత్రి [illegible] పరిష్కారం [illegible] అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణా మంత్రులు ప్రకటన చేయాలి

"ముల్కీని సమర్థిస్తూ తెలంగాణా మంత్రులు ప్రకటన చేయాలి"

విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా ఎన్.జి.ఒ. సంఘం కార్యదర్శి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: 160 లక్షల మంది తెలంగాణా ప్రజలకు సంబంధించిన అత్యంత ప్రధాన సమస్య అయిన ముల్కీ నిబంధనలపై—పదిమంది ఆంధ్ర మంత్రులు సమిష్టి ప్రకటన చేసిన అనంతరం కూడా— తెలంగాణా మంత్రులు సమిష్టిగా వ్యవహరించకపోవడం విచారకరమనీ, తెలంగాణా మంత్రుల నమ్మకంవల్ల తెలంగాణా ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, కలవరం చెందుతున్నారనీ విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా ఎన్. జి. ఒ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ సింగ్ విన్న ఒక పత్రికా ప్రకటన చేశారు. మమ్మనంగా ఉండడం వ్యూహం కాదన్నారు. తెలంగాణా ప్రయోజనాల రక్షణకు ముల్కీ నిబంధనలను పూర్తిగా అమలు జరపాలని తెలంగాణా మంత్రులు నిర్భయంగా ఒక సమిష్టి ప్రకటన చేయాలని ఆయన కోరారు.

సుప్రీంకోర్టు తీర్పును ఎలాంటి జాప్యం లేకుండా అమలుపరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. ముల్కీ నిబంధనలు పేరుతో తీర్పు ప్రభావాన్ని తగ్గించడానికి పూనుకుంటే, తీవ్ర పరిణామాలు రాగలవనీ, ఇందుకు బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే కాగలదనీ ఆయన హెచ్చరించారు.

పేదల పునరావాస పార్టీ వైఖరి

తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు పేదల పునరావాస పార్టీ అధ్యక్షుడు కెప్టెన్ ఎం. జెడ్. అన్సారీ, ప్రాంతీయ పునరావాస సంఘ కార్యదర్శి శ్రీ శంకరయ్యగౌడ్ విజ్ఞప్తి పత్రం సమర్పించారు. ఈ పత్రం నకళ్లను రాష్ట్రపతికి, ప్రధానికి కూడా పంపారు.

బట్టాయిగూడెం

కొయ్యలగూడెం: బట్టాయిగూడెంలో నిద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా అంచెలవారీ నిరాహార దీక్షలు సాగిస్తున్నారు.

నేడే ప్రారంభం!

మారిటైల్ టిక్కెట్లు అమ్మకం గుంటూరులో స్టేషన్‌రోడ్, జిన్నాటవర్ వద్ద, వెరైటీ ఎమ్యూజిమెంట్ పార్కు ప్రక్కన ఈ రోజునుంచీ ప్రారంభిస్తున్నామని తెల్పుటకు ఆనందిస్తున్నాం. 19–11–72 న జరిగే మైసూరు లాటరీ టిక్కెట్లు మా షాపులో కొనుగోలు చేసి మేమిచ్చే ఉచిత బహుమతులు పొందండి.

హారేన్ ఏజన్సీ,
ఫీల్డ్ డిస్ట్రిబ్యూటర్స్, ఆల్ స్టేట్స్ లాటరీస్,
స్టేషన్ రోడ్, గుంటూరు–1, H.O. విజయవాడ–2.

మరణ వార్త

1898—1972

డాక్టరు మింది అప్పలస్వామి యుడు గారు మమ్మలను అశేషబంధుమిత్రులను దుఃఖ సముద్రములో ముంచి 19-11-72న ఆయన స్వగృహమున అనకాపల్లిలో స్వర్గస్థులైనారు. పెద్దకర్మ అనకాపల్లి 19-11-72న జరుగబడును. ఆయన ఆత్మకు శాంతికాంక్షిస్తూ—

కుమారుడు: డా. మింది వెంకటేశ్వరరావు,
కుమార్తెలు: కోట్ని పద్మావతి,
అందె కృష్ణవేణి.

మీ తీరిక వేళలో డబ్బుని అమ్మండి- లాభం పొందండి!

దేన్నిపడితే దాన్ని కొనగలిగే డబ్బునే అమ్మడం ఏమిటి, అని మీ సందేహం! కాని, డబ్బునికూడ అమ్మొచ్చు. ఎలాగంటారా? మార్గదర్శి ఏజెంటుగా వ్యవహరించండి. పొదుపుచేయాలనీ, పెట్టుబడి పెట్టాలనీ కోరుకునే వారికి మంచి లాభాలు సంపాదించ వచ్చుననే ఆలోచన గురించి చెప్పండి. సత్వరం అధిక మొత్తాలు కావాలనుకునే వారికి, సులభమయిన వాయిదాలలో, ఆ డబ్బు తిరిగి చెల్లించుకోవచ్చుననే సంగతి తెలియచేయండి. అందులో కూడా మంచి లాభాలు ఉన్న సంగతి జ్ఞాపకం పెట్టుకోండి పోతే, మీకు-కమీషను రూపంలో మంచి లాభం. ఒక్కొక్కప్పుడు నెలకు వేలమీదనే లాభం! మీరు ఇతరత్రా ఏ ఉద్యోగంలో ఉన్నా వృత్తిలో ఉన్నా, మీ తీరికవేళల్లో, మార్గదర్శి తరఫున పని చేయటం ఎంతో సరదాగానూ, లాభసాటిగానూ కూడా ఉంటుందని మీరే తెలుసుకోగలరు. కాగా, సమాజంలో మీకు మంచి పలుకుబడి, విక్రయ ప్రచారంతో మంచి అభిరుచీ, ప్రజలతో కలుపుగోలుతనం ఉన్నట్టయితే ఇక చెప్పనక్కర్లేదు. మీ రెంతేనా సాధించగలరు – దీనికి మీరు మగవారే అయి ఉండనవసరం లేదు.

ఇతర వివరాలకు – మీ దగ్గర్లో ఉన్న మార్గదర్శి కార్యాలయానికి పోయి సంప్రదించండి.

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లి.
అబిడ్ సెంటర్, హైదరాబాదు–1 రాష్ట్రపతి రోడ్, సికిందరాబాదు–3
బిసెంట్ రోడ్, విజయవాడ–2 మెయిన్ రోడ్ విశాఖపట్నం–1 మెయిన్ రోడ్ గుంటూరు–3

కార్తీక చీటీలు
50000 నెలకి రూ 1000 50 నెలలు
2500 నెలకి రూ 100 25 నెలలు ● 2500 నెలకి రూ 50 50 నెలలు
5000 నెలకి రూ 200 25 నెలలు ● 5000 నెలకి రూ 100 50 నెలలు
10000 నెలకి రూ 200 50 నెలలు ● 20000 నెలకి రూ 400 50 నెలలు

kiron-met-8

కంటికి విందు!
స్టేన్స్‌టైర్ సాధారణ ఉపయోగ విశేషాలు
ఎక్కువ మైలేజి! ఇంకా ఎక్కువ మైలేజి! చక్కని ట్రాక్షన్!
కొత్తపైరు స్వరూపం! అన్ని స్థితిగతులకు అనుగుణమైన ట్రెడ్స్
ఇవేగాక ముఖ్యంగా టైరు అరుగుదల నిస్సందేహంగా తక్కువ గలవి
స్టేన్స్‌టైర్
సూపర్ ట్రెడ్స్

EP ST 172

స్టేన్స్‌టైర్
ఆంధ్ర రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
తిరుచీ రోడ్, కోయంబత్తూరు
ఫ్యాక్టరీలుగల ఇతర కేంద్రాలు:
మద్రాసు, వెల్లూరు, తిరుచీరపల్లి, సేలం, ట్యూటికోరన్ కూనూరు, బెంగుళూరు, మైసూరు, విజయవాడ, సికింద్రాబాదు, కాలికట్, ఎర్నాకులం, కొట్టాయం, తిరుచూరు

స్టేన్స్‌టైర్ మా విశిష్టత
— మీ రబ్బరుకు మార్గదర్శి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.